ప్రజాశక్తి

బుధవారం 18 డిసెంబర్ 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు

కార్పొరేట్ దోపిడీపై క్షేత్రస్థాయి అధ్యయనం

● సిపిఎం కృష్ణాజిల్లా మహాసభలో వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ప్రభుత్వాలు మోపుతున్న భారాలపై, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, వై.వెంకటేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చల్లపల్లిలోని మురాల రాజేష్ నగర్ లో జరిగిన సిపిఎం కృష్ణాజిల్లా 25వ మహాసభ మంగళవారం ముగిసింది. ఈ సభలో వారు మాట్లాడుతూ (మిగతా 2లో)



జిల్లా కమిటీ, కార్యదర్శివర్గ సభ్యులు వీరే...

నూతన కమిటీతో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు, సిహెచ్.బాబూరావు



వీరమాచినేని జ్యోతి



కళ్లం వెంకటేశ్వరరావు



మాదాల వెంకటేశ్వరరావు



కె.శివనాగేంద్ర



టి.వి.లక్ష్మణస్వామి



శీలం నారాయణరావు

జిల్లా కార్యదర్శిగా వై.నరసింహారావు ఎన్నిక

21 మందితో జిల్లా కమిటీ

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శిగా వై.నరసింహారావు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చల్లపల్లిలోని మురాల రాజేష్ నగర్ (చంద్ర రాజేశ్వరరావునగర్)లో జరిగిన పార్టీ కృష్ణాజిల్లా 25వ మహాసభ మంగళవారం ముగిసింది. ఈ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా కళ్లం వెంకటేశ్వరరావు, మాదాల వెంకటేశ్వరరావు, పి.జ్యోతి, కె.శివనాగేంద్ర, టి.వి.లక్ష్మణస్వామి, శీలం నారాయణరావు ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా పంచకర్ల రంగారావు, పి.పవన్‌కుమార్, బి.సుబ్రహ్మణ్యం, యద్దనపూడి మధు, ఆర్‌సిపి రెడ్డి, బేతా శ్రీనివాసరావు, మల్లంపల్లి ఆంజనేయులు, మాజేటి శివశ్రీనివాసరావు, చీకటి రాజేష్, యు.త్రిమూర్తులు, టి.నరేష్, పి.ధనశ్రీ, అజ్మీర వెంకటేశ్వరరావు, షేక్ ఖాసీం ఎన్నికయ్యారు.



వై.నరసింహారావు, కార్యదర్శి



ఎయిమ్స్ స్నాతకోత్సవంలో పట్టాలు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. చిత్రంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తదితరులు

ఎయిమ్స్‌కు మరో పదెకరాలు

● సిఎం చంద్రబాబు ● ఘనంగా స్నాతకోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి : ఎయిమ్స్‌కు మరో పదెకరాలు కేటాయిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) స్నాతకోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్నాతకోత్సవంలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ఎయిమ్స్‌కు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా ఎయిమ్స్‌కు అత్యుత్తమ ప్రాంతమైన మంగళగిరిలో 183 ఎకరాల స్థలం కేటాయించామని చెప్పారు. భవిష్యత్ అవసరాల కోసం మరింత భూమి కేటాయించాలని ఇటీవల ఎయిమ్స్ అధికార వర్గాలు కోరాయని, త్వరలోనే మరో 10 ఎకరాలు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని సిఎం ప్రకటించారు. 2018లో తమ ప్రభుత్వ హయాంలోనే ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశామని, 960 బెడ్లతో రూ.1618 కోట్లతో దీనిని నిర్మించారని, తొమ్మిదేళ్లలో ఇది మంచి గుర్తింపు తెచ్చుకోవడం హర్షణీయమన్నారు. ఎయిమ్స్‌కు అప్రోచ్ రోడ్లు, జాతీయ రహదారితో అనుసంధానం, విద్యుత్, నీటి సరఫరా తదితర మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. రూ.10కే ఎయిమ్స్‌లో వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. మంగళగిరి ఎయిమ్స్ ప్రస్తుతం ర్యాకింగ్‌లో దేశంలో 8వ స్థానంలో ఉందని, త్వరలోనే మొదటి స్థానంలో ఉండాలనేది తన ఆకాంక్షని చెప్పారు. రాజధాని అమరావతిని వచ్చే మూడేళ్లలో సుమారు రూ.50 వేల కోట్లతో అత్యద్భుతంగా నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్రపతిని మంత్రి లోకేష్ శాలువాతో సత్కరించారు.



టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతాం

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ : పర్యాటకులను మరింతగా ఆకర్షించేలా పర్యాటక కేంద్రాలను అభివద్ధి చేసి జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. జిల్లాకు విచ్చేసే పర్యాటకులను ఆకర్షించి పర్యాటక కేంద్రాలను సందర్శించేలా ప్యాకేజీని అమలు చేసేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ట్యాక్సీ యజమానులు, డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గాంధీ హిల్, కనక దుర్గమ్మ దేవాలయం, భవాని ద్వీపం, కొండపల్లి బొమ్మల తయారీ కేంద్రం, కొండపల్లి ఖిల్లా, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయం, వేదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి దేవాలయం, ముక్త్యాల ముక్తేశ్వర స్వామి ఆలయం పురాతన కోట, కోటి లింగాల క్షేత్రం, తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి ఆయలం వంటి ప్రముఖ పర్యాటక కేంద్రాలతో పాటు సమీపంలోని అమరావతి ఆలయం బౌద్ధ స్తూపం, రాష్ట్ర సచివాలయం, ఉండవల్లి గుహలు వంటి పర్యాటక కేంద్రాలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టూరిజానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. జిల్లాకు చెందిన పర్యాటక కేంద్రాలలో మౌళిక వసతులను అభివద్ధి చేసి పర్యాటకులను ఆకర్శించేలా చర్యలు తీసుకోనున్నామన్నారు. నగరానికి చెందిన ట్యాక్సీ వాహన యజమానులు డ్రైవర్లకు ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు పర్యాటకుల సౌలభ్యం కొరకు ప్రత్యేక టూరిజం ప్యాకేజీని అమలు చేయాలని ఆలోచన చేస్తున్నామన్నారు. ఇందుకోసం త్వరలో హోటల్ యజమానులు, ట్యాక్సీ యజమానులు డ్రైవర్లు రవాణా దేవాదాయ అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ అలీ, జిల్లా టూరిజం అధికారి ఎ. శిల్ప, వివిధ ప్రాంతాలకు చెందిన ట్యాక్సీ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

భవానీ దీక్షలకు బందోబస్తుపై సమీక్ష

ప్రజాశక్తి-విజయవాడ : పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో నగర పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు ఇతర పోలీస్ అధికారులతో భవాని దీక్ష విరమణ బందోబస్తు ఏర్పాట్లపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. హెూల్డింగ్ ఏరియా, కేశఖండన శాలకు ఎంట్రీ మరియు ఎగ్జిట్ వివరాలపై, క్యూలైన్లలో రద్ది, స్నానఘాట్ల వద్ద రద్దీ, ప్రసాదం కౌంటర్ల వద్ద రద్దీని తగ్గించి భక్తులకు త్వరితగతిన అమ్మవారి దర్శనం అయ్యేవిధంగా మరియు గిరి ప్రదక్షణ సమయంలో భవాని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో కూలంకషంగా చర్చించారు.అనంతరం పోలీస్ కమీషనర్ గారు ఇతర అధికారులతో కలిసి సీతమ్మ వారిపాదాలు సమీపంలోని హెూల్డింగ్ చేయు ప్రదేశాన్ని, కేశఖండన శాల, క్యూలైన్లు, ప్రసాదం కౌంటర్లు, స్నానఘాట్లు పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు .ఈ సందర్భంగా నగర పోలీసుక మిషనర్ మాట్లాడుతూ...ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకు భవానీ దీక్ష విరమణ సందర్భంగా బందోబస్తు పట్టిష్టంగా నిర్వహించాలన్నారు.గతంలో భవాని దీక్షల సమయంలో భవాని భక్తులు దర్శనం, ప్రసాదాలు కోసం ఎక్కువ సేపు వేచి ఉండటం ,ఇతర సమాచారం తెలియక చాల ఇబ్బందిపడ్డారన్నారు. ఈ ఇబ్బందులను గమనించిన ప్రభుత్వం వారు భవాని దీక్ష విరమణ చేయడానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం, సమాచార నిమిత్తం, వారి ప్రయాణం సులభతరం చేసి మెరుగైన సౌకర్యాలు అందించడానికి వీలుగా అవసరమైన ఒక ప్రత్యేకమైన యాప్ ను రూపొందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వారు రూపొంధించిన భవాని దీక్షా 2024 అనే మొబైల్ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్ లోడ్ చేసుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డి.సి.పి.లు గౌతమి షాలి , తిరుమలేశ్వర రెడ్డి , ఉమా మహేశ్వర రాజు, ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి , ఎస్.వి.డి.ప్రసాద్ పాల్గొన్నారు.



పోలీసు అధికారులతో మాట్లాడుతున్న పోలీసు కమిషనర్ ఎస్‌వి.రాజశేఖరబాబు



రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలుకుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తదితరులు

రాష్ట్రపతికి ఘనస్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం

గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు మంగళవారం ఉదయం 11.20 గంటలకు ఢిల్లీ నుండి భారత వాయుసేన ప్రత్యేక విమానంలో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేరుకున్నారు. ఆమెకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, డిజిపి సిహెచ్.ద్వారక తిరుమలరావు, కమాండింగ్ ఆఫీసర్ 22 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సిసి లెఫ్టినెంట్ కన్నల్ జే.మహేష్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్ కు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు. తిరిగి సాయంత్రం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి హైదరాబాద్ హాకీంపేట ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌కు రాష్ట్రపతి బయలుదేరి వెళ్లారు.

ఆధునిక మరుగుదొడ్లను నిర్మించండి

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజల కోసం అయోధ్య నగర్‌లో ఆధునిక మరుగుదొడ్లు నిర్మించాలని అధికారులను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. మంగళవారం దుర్గాపురం, ముత్యాలంపాడు, అయోధ్య నగర్ కర్మల భవనాలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కర్మల భవనాలో ఎటువంటి మరమ్మతులు ఉన్నా వెంటనే చేయించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ వారి నిర్వహణలో ఉన్న కర్మల భవనాల నిర్వహణ ఎలా ఉందని పరిశీలించారు. అయోధ్యనగర్ లో ఉన్న సామాజిక భవనాన్ని పరిశీలించారు.

డిఆర్‌సి అంశాల అమలుపై దృష్టి పెట్టండి

కలెక్టర్ లక్ష్మీశ ఆదేశం

ప్రజాశక్తి-విజయవాడ : సంక్షేమ పథకాలతో పాటు అభివద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులు సమిష్టిగా కషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్‌సీ) సమావేశంలో చర్చకు వచ్చిన, నిర్ణయం తీసుకున్న వివిధ అంశాల కార్యాచరణపై ప్రత్యేక దష్టిపెట్టాలన్నారు. 34 శాఖల పరిధిలోని అభివద్ధి పనులు, కార్యక్రమాలపై మంగళవారం నిర్వహించిన సమీక్షపై కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ రంగాల శాఖలతో పాటు మార్కెటింగ్, పర్యాటకం, ఏపీసీపీడీసీఎల్, గహ నిర్మాణం, నైపుణ్యాభివద్ధి, పరిశ్రమలు తదితర శాఖల వారీగా చర్చించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆదాయంలో 20 శాతం మొత్తంతో లింకు రోడ్ల అభివద్ధి, రైతుల నుంచి సేకరించిన పత్తిని జిన్నింగ్ మిల్లులకు తరలింపు ఏర్పాట్లు, రైతు బజార్ల ప్రక్షాళన, పంట నష్టాలకు సంబంధించి కౌలు రైతులకు పరిహారం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)పై రైతులకు అవగాహన, తుమ్మలపాలెం ఎత్తిపోతలకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా, పోలంపల్లి ప్రాజెక్టు మరమ్మతుపనులు, అమత్ పథకం పనులు, జల్ జీవన్ మిషన్ పనుల సమగ్ర ప్రాజెక్టు నివేదికల రూపకల్పన, చిన్ననీటి వనరుల అభివద్ధి, పర్యాటక అభివద్ధి తదతర అంశాలపై చర్చించారు. డీఆర్‌సీలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలకు సంబంధించిన పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించనున్నట్లు తెలిపారు. విస్తత ప్రజాప్రయోజనాలతో ముడిపడిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు కషిచేయాలని, అవసరమైన వాటికి ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సమావేశంలో సిపిఓ వై.శ్రీలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండండి

పోలీసు కమిషనర్ రాజ శేఖర బాబు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : మాదక ద్రవ్యాల వినియోగ సమస్యను ఎదుర్కొనటానికి ముందడుగు వేసే లక్ష్యంతో విజయవాడలోని ఆంధ్రా లాయోల కాలేజీ ఆధ్వర్యంలో "సుస్థిర జీవితానికి డ్రగ్స్ వద్దు...ఈ మార్పుకై అందరి వాయిస్ వినిపించాలి" అన్న అంశంపై మంగళవారం అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమనానికి ముఖ్య అతిదిగా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పాల్గొని మాట్లాడారు... "మాదకద్రవ్య వినియోగం వ్యక్తులను మాత్రమే కాదు, కుటుంబాలను, సమాజాన్ని కూడా నిర్వీర్యం చేస్తుందని. "దేశవ్యాప్తంగా 11 మిలియన్లకు పైగా యువత మాదకద్రవ్యాల బారిన పడుతున్నందున ఇది అత్యంత ఆందోళనకర అంశం. కేవలం చట్ట అమలుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదు. సమాజం అందరూ కలిసి ముందుకు రావాలి. యువత మాదకద్రవ్య రహిత జీవనానికి ఆదర్శంగా నిలవాలి." అని ఆయన అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాల మరియు డిజిటల్ అరెస్ట్ ల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఏ.సి.పి. దామోదర్ , మాచవరం ఇన్స్పెక్టర్ ప్రకాష్ , ప్రిన్సిపల్ రెవ. ఫా. జి.ఎ.పి. కిషోర్, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి, పిటి పార్కర్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, తబితా, మహిళా సెల్ కోఆర్డినేటర్, మోసెస్ వందన్, అనిమేటర్, డాక్టర్. స్యామ్యూల్ దయాకర్, కోఆర్డినేటర్ ఇతర ప్ర వ ం ు ఖ ం ల ం పాల్గొన్నారు.



సిపి రాజశేఖరబాబును సన్మానిస్తున్న లయోలా కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్, తబితా, వందన్, రమాదేవి తదితరులు

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **అచ్చి అర్జున్‌రావు,** S/o: **(లేటు) అచ్చి వీరయ్య, వయస్సు:** 47సం॥లు, **నివాసం:** డోర్ నెం. 26-64రు, బిసి కాలనీ, నందిగామ గ్రామం మరియు మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయిం చుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు.తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఎన్.టి.ఆర్. జిల్లా, నందిగామ సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా నందిగామ మండలం, నందిగామ నగర పంచాయితీ ఏరియాలోని నందిగామ గ్రామం, తాలూకు ఆర్.యస్.నెం. 528/1రు, అసెస్మెంట్ నెం.1145004998రు, **డాక్యుమెంట్ :** 14543/2024, డోర్ నెం. 26-64రు, దాఖలా 130 చ॥గ॥లు గల స్థిరాస్థికి హద్దులు : **తూర్పు:** అచ్చి వెంకట్రావు గారి ఆస్థి, **దక్షిణము :** అచ్చి అంజిబాబు గారి ఆస్థి, **పడమర:** అచ్చి రాముడు గారి ఆస్థి, **ఉత్తరము:** నగర పంచాయితీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఈ.ఎ 365/2024 ఇన్ ఈ.పి నె.127/2017
ఇన్
ఓ.యస్.నె.533/2009

బిట్వీన్:
Burma Eswaramma(Died) and others
...పిటీషనర్స్/డి.హెచ్.ఆర్స్
ఎదిరి
Arisetty Krishna Murthy and others
...రెస్పాండెంట్స్/జె.డి.ఆర్స్

To
R4: Yerru Lakshmi Bharathi, W/o Gandhi, R/o. Vaibhav Apartments, Gayathri Nagar, Benz Circle, Vijayawada, N.T.R Distrcit.

పై నెంబరులో ఈ.పి 127/2017లో ఈ.ఎ 365/2024 పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపించినను మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలనసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.27-12-2024వ తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యొదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా:27-12-2024

శ్రీ చందు వెంకటేశ్వరరావు,
పిటీషనర్స్/డి.హెచ్.ఆర్స్ తరపు అడ్వకేట్,
తెనాలి, సెల్ నెం.9440852446.

వేలం ప్రకటన
మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.NO.17/2022 IN O.S. NO.45/2019

Between:
చందన పార్వతీశ్వరరావు ....D.Hr
And
సమ్మెట కనకదుర్గా మల్లేశ్వరి ......J.Dr

ఈ దిగువ షెడ్యూలు దాఖలా J. Dr తాలూకు స్థిరాస్తిని పై కోర్టు వారి ఎదుట ది.3-1-2025న ఉదయం గం: 10:30 ని॥ ల నుండి వేలం వేయబడును. కావున కావలసినవారు సదరు వేలం తేదీన పై కోర్టు వారి ఎదుట హాజరై సదరు ఆస్తిని పాడుకొనవచ్చును.

షెడ్యూలు: కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా మచిలీపట్నం టౌన్, రాజుపేట, డోర్ నెం. 4/995 రుకు చెందిన టెర్రస్ బిల్డింగ్ మరియు ఖాళీ నివేశన ఇంటి స్థలంకు హద్దులు. పై నెంబరు E.P. లోజప్తు కాబడిన ఆస్తి వివరములు. **1వ ప్రతి: తూర్పు:** సనకా కిరణ్‌కుమార్ గారి ఇల్లు, 30 అడుగులు. **దక్షిణం:** మునిసిపల్ రోడ్డు 30 అడుగులు. **పడమర:** నరహరిశెట్టి శివాజీ స్థలం 30 అడుగులు. **ఉత్తరం:** సమ్మెట కనకదుర్గా మల్లేశ్వరి కొను గోలు చేసిన ఇందలి 2వ ప్రతి ఆస్తి 30 అడుగులు. ఈ హద్దులమధ్య చ॥గ॥100 ల స్థలంలోని టెర్రస్ బిల్డింగ్. **2వ ప్రతి: తూర్పు:** తోట రాజు మరియు ప్రమీలా రాణి గారి ఇల్లు స్థలం, **దక్షిణం:** సమ్మెట కనకదుర్గా మల్లేశ్వరి కొనుగోలు చేసిన ఇందలి 1వ ప్రతి ఆస్తి, **పడమర:** నడకుదురు అదృష్టం వగైరాల ఇళ్ళ స్తలం, **ఉత్తరం:** ఆలపాటి ప్రకాష్ గారి స్తలం.

ఈ హద్దుల మధ్య చ॥గ॥ 450 ఖాళీ నివేశన స్తలం.
పై రెండు ప్రతులు వెరశి 550 చ॥గ॥లు ఖాళీ నివేశన స్థలం మరియు అందు చ॥గ॥ 100 ల నందు గల టెర్రస్ బిల్డింగ్

డిహెచ్ఆర్ విలువ 95,00,000/-
అమీనా విలువ: 45,00,000/-
మార్కెట్ విలువ: 42,40,000/-
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వేలం తేది : 03-01-2025

పోతుల మురళీకృష్ణ
డి.హెచ్ఆర్ తరఫున అడ్వకేట్
మచిలీపట్నం

కార్పొరేట్ దోపిడీపై క్షేత్రస్థాయి అధ్యయనం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామీణ ప్రాంతాల్లో నూతన పద్ధతుల్లో కార్పొరేట్లు, భూస్వాముల దోపిడీ తీవ్రతరమైందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల కళ్లుగప్పి మరీ ఈశక్తులు దోపిడీకి పాల్పడుతున్నాయని చెప్పారు. ఈ దోపిడీ తీరుతెన్నులపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ప్రతిఘటించేందుకు ప్రజలను సన్నద్ధం చేయాలన్నారు. ఖజానా ఖాళీగా ఉందని సాకులు చెబుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. ఒకపక్క రాష్ట్రం దివాళా తీసిందని, మరోపక్క స్వర్ణాంధ్రప్రదేశ్ నినాదం పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రభుత్వం పూనుకుంటోందన్నారు. ప్రభుత్వ విధానాలతోపాటు క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కారానికి స్థానికంగా కృషి చేయాలన్నారు. ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి మతోన్మాద భావాలను రెచ్చగొడుతున్నాయని, దీనికి ప్రత్యామ్నాయంగా అభ్యుదయ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు ప్రవేశపెట్టిన నివేదికపై ప్రతినిధులు చర్చించారు. 22 మండలాలు, 18 రంగాల నుంచి పార్టీ ప్రతినిధులు విస్తృతంగా చర్చలు జరిపారు. అనంతరం నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రజా కళాకారులు విప్లవ గేయాలను ఆలపించారు.

32 తీర్మానాలు ఆమోదం

ప్రజా సమస్యలు, ప్రాంతాల అభివృద్ధిపై మహాసభలో 32 తీర్మానాలను ఆమోదించారు. భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని టివి లక్ష్మణస్వామి ప్రతిపాధించిన తీర్మానాన్ని ఎం.సురేష్‌బాబు బలపరిచారు. కృష్ణానది తీర ప్రాంత లంక భూముల రైతులను ఆదుకోవాలని, ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు నిధుల కేటాయింపులు పెంచాలని, 1977 అసైన్మెంట్ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని, 9/77 చట్టంలో చేసిన సవరణలు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. నిబంధనలు సవరించి అన్ని రకాల ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, దళారుల ప్రమేయం లేకుండా ఈ క్రాప్ నమోదు లేకపోయినా కౌలు రైతుల ఖాతాల్లోనే నగదు చెల్లించాలని, విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని మహాసభ తీర్మానించింది. స్త్రీలపై హింసను అరికట్టాలని, దేశవ్యాప్తంగా ఉన్న దళిత క్రిస్టియన్లందరినీ ఎస్‌సిలుగా గుర్తించాలని, మతతత్వశక్తుల ఆగడాలు ఆపాలి. జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని, కృష్ణా యూనివర్సిటీ హాస్టల్‌లను యుద్ధ ప్రాతిపదిక నిర్మించాలని, చెరకు టన్నుకు రూ.6 వేలు ఇవ్వాలని, కటింగ్ ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు ఫ్యాక్టరీ యాజమాన్యమే భరించాలని కోరింది. పెనమలూరు మండలం పులపాడు, కంకిపాడు, మోపిదేవి మండలాల్లో కోల్ట్ స్టోరేజీలు నిర్మించాలని, శాశ్వత పసుపు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, బుడమేరు ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని, స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరుతూ తీర్మానించింది. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, టైమ్ స్కేల్, కంటింజెంట్, డైలీ వేజెస్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రెగ్యులరైజేషన్‌లోగా సమానపనికి సమాన వేతనం, సౌకర్యాలు కల్పించాలని, హమాలీ, ముఠా, జట్టు కలాసీ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ డీప్ సీ పోర్టు పనులు వేగవంతం చేయాలని, మున్సిపల్ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు, క్లాప్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని, మచిలీపట్నం – రేపల్లె రైలుమార్గం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వరంగ పరిశ్రమలను పరిరక్షించాలని, ప్రయివేటీకరణను వ్యతిరేకించాలని, గ్రామ పంచాయతీ కార్మికులు, ఆటో అండ్ ప్రయివేటు ట్రాన్స్‌పోర్టు వర్కర్లు, వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని చేసిన తీర్మానాలను మహాసభలో ఆమోదించారు.

NOTICE
BEFORE THE HON□BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.60/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.B.B.D.PRASAD AND OTHERS ...OPPONENTS

TO
OPPONENT NO.1: MR.BHIMAVARAPU BALAJI DURGA PRASAD, S/O.B.H.DURGA RAO, R/O.D.NO.34-4-8A, NEAR PUSHPA HOTEL, BUS ROOT NO.5, KASTURI BAIPET, VIJAYAWADA.

Please take notice that the above dispute is filed against Opponent No.1 of you and 4 others for recovery of Rs.2,04,622/- (Rupees TWO LAKHS FOUR THOUSAND SIX HUNDRED AND TWENTY TWO ONLY) and the same is posted to 4-01-2025 for the appearance of you i.e., Opponent No.1 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT



గన్నవరంలో...



కోడూరులో...


నాగాయలంకలో...

డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజాశక్తి-గన్నవరం: నాగార్జున సాగర్ ప్రాజెక్టు (ఎన్ఎస్‌పి) ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలోని నున్న డిస్ట్రిబ్యూటరీ కమిటీ (డీసీ-11) అధ్యక్షుడుగా విజయవాడ రూరల్ మండలం నున్న నీటి సంఘం అధ్యక్షుడు పామర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడుగా ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం బొద్దనపల్లి నీటి సంఘం అధ్యక్షుడు ఉప్పు వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్ఎస్‌పీ ఎడమ కాల్వ కింద కృష్ణాజిల్లాలో సూరంపల్లి, గొల్లనపల్లి, కొండపావులూరు, ఎన్‌టిఆర్ జిల్లాలో నున్న, ఏలూరు జిల్లాలో బొద్దనపల్లి సాగునీటి సంఘాలున్నాయి. ఈ ఐదు సాగునీటి సంఘాల అధ్యక్షులు నున్న డీసీ 11ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గన్నవరం తహశీల్దార్ కార్యాలయంలో డీసీ 11 ఎన్నిక జరగగా ఈ ఎన్నికకు వయోజన విద్య కృష్ణాజిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎండీ హజీబేగ్ ఎన్నికల అధికారిగా, మచిలీపట్నం డ్రైనేజీ సెక్షన్-2 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎండీ నజ్మా రాణి సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. నున్న డీసీ-11 అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానాలకు పామర్తి శ్రీనివాసరావు, ఉప్పు వెంకటేశ్వరరావు నామినేషన్లను దాఖలు చేయగా మిగిలిన మూడు సంఘాల అధ్యక్షులు మద్దతు తెలపడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. అనంతరం ఎన్నికల అధికారి హాజీబేగ్ అధ్యక్షుడు పామర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఉప్పు వెంకటేశ్వరరావుకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. నూతనంగా ఎన్నికైన వారికి నున్న టీడీపీ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాదు శివరామప్రసాద్, ఆగిరిపల్లి మండలం శోభనాపురం సర్పంచ్ వేణు తదితరులు అభినందనలు తెలిపారు. **నాగాయలంక:** మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం డిస్ట్రిబ్యూషన్ కమిటీ(డీసీ) చైర్మన్ ఎన్నిక ప్రక్రియ జరిగింది. నాగాయలంక ఎనిమిది నీటి సంఘాలతో పాటు అవనిగడ్డ, కోడూరు మండలాల్లోని మందపాకల, అశ్వరావు పాలెం, వేకనూరు సంఘాల అధ్యక్షులు పాల్గొని డీసీ అధ్యక్షులుగా బండ్రెడ్డి నాగమల్లికార్జునరావును, ఉపాధ్యక్షులు కొక్కిలిగడ్డ నరసింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి ఆర్.ప్రతిభ వారికి ధ్రువీకరణ పత్రం అందజేశారు. యువ నాయకులు మండలి వెంకట్రామ్ నూతన కమిటీ సభ్యులను అభినందించారు. **కోడూరు:** కోడూరు తహసీల్దార్ కార్యాలయంలో కోడూరు సాగునీటి డిస్ట్రిబ్యూటరీ కమిటీ నూతన అధ్యక్షునిగా దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా బచ్చు రఘునాథ్ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు వారికి ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన వారిని యువనాయకులు మండలి వెంకట్రామ్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. **గూడూరు:** గూడూరో మండల పరిధిలో పోతనస్వామిని డిసి చైర్మన్‌గా ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ వైసిపి హయంలో నీటి సంఘాలు


గూడూరులో...


పమిడిముక్కలలో...

కూడా ఏర్పాటు చేయకుండా కేటాయించిన నిధులు ఖర్చు పెట్టకుండా నిర్లక్ష్యం చేసిందని ఫలితంగా ప్రతి గ్రామంలో రైతులు సాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు రవికిరణ్, నాగబాబు పాల్గొన్నారు. **పమిడిముక్కల:** పమిడిముక్కల మండల నీటి సంఘం అధ్యక్షునిగా నాగేంద్ర సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా చారుగుడు గ్రామానికి చెందిన తిరుమలశెట్టి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. వీరిని మండల టిడిపి నాయకులు జక్కా శ్రీనివాసరావు, మైనేని నరేంద్ర, ఆముదాలపల్లి గోపాలకృష్ణ, తోడేటి ముత్తయ్య అభినందించారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

ప్రజాశక్తి-అవనిగడ్డ

నియోజకవర్గంలో ఆర్డబ్ల్యూఎస్ పనులకు జడ్‌పి నిధులు రూ.31 లక్షలు మంజూరైనట్లు అవరగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. మంగళవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అవనిగడ్డ మండలం వేకనూరులో 60 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన క్లియర్ వాటర్ పంప్ నిర్మాణానికి రూ 12.50 లక్షలు, కోడూరు మండలం జైపురంలో మైక్రో ఫిల్టర్ కం ప్లాట్ ఫామ్ నిర్మాణానికి రూ.12.50 లక్షలు, నాగయలంక మండలం పర్ర చివర శివారు మూలపాలెంలో 20 వేల లీటర్ల సంపు నిర్మాణానికి ఆరు లక్షలు మంజూరైనట్లు బుద్ధ ప్రసాద్ తెలిపారు.

వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కంకిపాడు: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల జన్మదినం సందర్భంగా కానూరు విజయలక్ష్మి బాంకెట్ హాల్లో నియోజకవర్గ సమన్వయకర్త ధనేకుల మురళీ మోహనరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి అనంతరం అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వ్యవహారాల ఇంచార్జ్ మార్నీడి బాబ్జి, అధ్యక్షుడు గొల్లు కృష్ణ, ఎపిసిసి ప్రధాన కార్యదర్శి మొవ్వ మోహన్‌రావు, వెలిశాల సుబ్రహ్మణ్యం, ఝాన్సీ రాణి, తోట రాధామాధవి, చోడవరపు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బందరులో...


కంకిపాడులో...

మచిలీపట్నం రూరల్: పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల జన్మదిన వేడుకలు కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనం మచిలీపట్నంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కోకా ఫణిభూషణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడమంచిలి చంద్రశేఖర్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నల్లబోలు శామ్యూల్, అబ్దుల్ రజాక్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అవనిగడ్డలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద షర్మిల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ అందే శ్రీరామ్ మూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్ల నిరసన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఆలిండియా పెన్షర్స్ డే సందర్భంగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మచిలీపట్నం డివిజనల్ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సంఘ ఉపాధ్యక్షులు పి.వి.శ్రీనివాసపు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఐసియు డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్ సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఉద్యోగులందరికీ పెన్షన్ అప్డేట్ చేయాలని డిమాండ్ చేశారు. క్యాష్ మెడికల్ బెనిఫిట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జనరల్ ఇన్సూరెన్స్ లో ఫ్యామిలీ పెన్షన్ 30 శాతం ఇవ్వాలన్నారు. నేషనల్ పెన్షన్ స్కీమును రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సిహెచ్.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం:** పెన్షన్లు భిక్ష వేస్తున్నామని పాలకులు అంటున్నారని అయితే అది తమ హక్కు అని ఎపి జెఎసి నాయకులు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పెన్షనర్ల కార్యాలయంలో పెన్షన్ డే గన్నవరం ఏరియా పెన్షనర్లు అధ్యక్షుడు అవుటపల్లి మోహనరావు అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భార్యా భర్తలు ఉద్యోగం చేస్తే హెచ్‌ఆర్ ఒక్కరికే ఇస్తామని అనడం విడ్డురంగా ఉందన్నారు. జెఎసి నాయకురాలు పి.లక్ష్మి మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎంపి ఐదు సంవత్సరాలు ఉంటే పెన్షన్ ఇస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగి 30 సంవత్సరాలు పని చేస్తే పెన్షన్ ఇవ్వటానికి ప్రభుత్వాలు ఆలోచించడం విడ్డురంగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సెక్రటరీ ఆదాం వల్లి సాహెబ్, మాజీ అధ్యక్షులు పెద్ద వెంకటరత్నం, విశ్రాంత అధ్యాపకులు గన్నే వెంకట్రావు, మద్దుకూరి విజయకుమార్ పాల్గొన్నారు.


గన్నవరంలో...



బందరులో...

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొని ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మచిలీపట్నంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక చల్లరాస్తా సెంటర్లోని శ్రీపాద ఫంక్షన్ హాలు వద్ద ఉదయం బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని కావేరి ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోటారు సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. మతుడు గొడుగుపేటకు చెందిన కుంభం వరప్రసాద్‌గా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కంకిపాడు: ఉప్పులూరు గ్రామానికి చెందిన కొట్ట గోపిసాయి (30) మంగళవారం తెల్లవారుజామున సమయంలో కంకిపాడు మండలంలోని ఈడుపుగల్లు మీదుగా ఉప్పులూరు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా అదుపు తప్పిన బైక్ పక్కనే ఉన్న పంట బోదెలో పడిందిజ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడు. గోపిసాయి పోరంకిలో ట్రావెల్స్ బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ డి.సందీప్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలికను వేధిస్తున్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-గన్నవరం: బాలికను ప్రేమ పేరుతో మభ్యపెట్టి ఇంటి నుంచి తీసుకెళ్లిపోయిన కేసులో ఒక యువకుడిని, అతనికి సహకరించిన అతని తల్లిదండ్రులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై చావా సురేష్ మంగళవారం తెలిపారు. కొత్తగూడెం గ్రామానికి చెందిన కొలుసు వీరబాబు, అదే గ్రామానికి చెందిన బాలికను కొన్నాళ్ల నుండి ప్రేమించమని పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పాడు. ఈ నెల 14న ఇంటి నుంచి తీసుకువెళ్లిపోయాడు. బాలికతో ప్రేమ వ్యవహారం తప్పు అని చెప్పవలసిన తల్లిదండ్రులు కూడా అతనికి సహకరించి ఇంటి నుంచి వచ్చిన బాలికను పల్నాడు జిల్లా వన్నయ్యపాలెంలో ఉన్న వారి బంధువుల ఇంటికి పంపారు. ఇద్దరికి పెళ్లి జరిపించే ప్రయత్నాలు చేశారు. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు ఆత్కూరు పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ ఇవ్వగా సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ కేసు నమోదు కేసు చేశారు. దర్యాప్తులో భాగంగా వీరబాబును అతనికి సహకరించిన అతని తల్లిదండ్రులైన సీతామహాలక్ష్మి, శివయ్యలను కూడా అరెస్టు చేసి ఇన్చార్జి న్యాయమూర్తి సి.రమణారెడ్డి ఎదుట హాజరుపరిచారు. ఆయన రిమాండ్ విధించగా జైలుకు తరలించారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: లయన్ క్లబ్ ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు మంగళవారం పంపిణీ చేశారు. లయన్స్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ప్రసాద్ ఆర్థిక వితరణ తో స్థానిక ఎస్ ఇ ఆర్ ఎం హైస్కూల్ నందు గల పాలిటెక్నిక్ విద్యార్థినుల వసతి గృహంలోని 85 మందికి విద్యార్థినులకు దుప్పట్లు, టవల్సు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లయన్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, నవాబు, వైపీసీ ప్రసాద్, విజయ్, పి.చిట్టిబాబు, ప్రసాద్ పాల్గొన్నారు.



మినుము పంటలో సస్యరక్షణ కీలకం

ప్రజాశక్తి-ఘంటసాల: ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. సుధారాణి, రేవతి ఘంటసాల మండలంలో మినుము పంటను మంగళవారం పరిశీలించారు. ప్రస్తుత కాలంలో మినుము పొగాకు లద్దె పురుగు ఉధతి అధికంగా గమినిస్తున్నామని, దీని నివారణకు వేప సంబంధిత మందులను పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. తద్వారా తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా, పెట్టిన గుడ్లు పొదగకుండా పిల్ల పురుగుల ఉధృత్తి తగ్గించుకోవచ్చు అని తెలిపారు. పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు క్లోరాంట్రనిలిప్రోల్ 60 మి. లీ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రా. ఎకరానికి పిచికారీ చేసుకోవాలని వివరించారు. మినుము పంటను కాండం గజ్జి ఆశించి నష్టపరుస్తుందని దానికి ట్రైకోడెర్మ వంటి జీవ శిలీంద్రం పొడి మందుతో విత్తన శుద్ధి చేసుకోవాలని లేదా రిడోమిల్ గోల్డ్ 300 గ్రా. ఎకరానికి నేల తడిచేలా పిచికారీ చేసుకోవాలని సూచించారు.



యుక్తవయసులో ఆరోగ్య సంరక్షణ కీలకం : డాక్టర్ ఇంద్రజ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆరోగ్య సంరక్షణపై అవగాహన, వ్యాధుల పట్ల అప్రమత్తత తప్పనిసరిగా కలిగి ఉండాలని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ఇంద్రజ అన్నారు. ఆయుష్ హాస్పటల్ సహకారంతో కె.బి.ఎన్ కళాశాల యు.జి.సి ఉమెన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థినులు, యుక్త వయసు మహిళలకు ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ఇంద్రజ మాట్లాడుతూ కౌమార దశలో శరీరకంగా వచ్చే అనేక మార్పులను విద్యార్థినులను పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. పూర్తిగా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఫాస్ట్ ఫుడ్స్ వంటి హానికర ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ టీనేజ్ దశ విద్యార్థినులకు చాలా కీలకమైన దశ అన్నారు. హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ శారీరక అనారోగ్యం ఏర్పడినప్పుడు, చాలామంది విద్యార్థినులు అనేకరకాల సందేహాలతో వాటిని దాచిపెట్టే ప్రయత్నం చేస్తే తీవ్ర అనారోగ్యాలు ఏర్పడతాయన్నారు. సుమారు 200 మంది విద్యార్థినులు, సిబ్బందికి హిమోగ్లోబిన్ రక్తపరీక్షలు నిర్వహించారు. కళాశాల పక్షాన డాక్టర్ ఇంద్రజను నిర్వాహకులు సత్కరించారు. ఉమెన్ స్టడీ సెంటర్ కన్వీనర్ వి.శైలజ, ఐ.క్యు.ఎ.సి కో ఆర్డినేటర్ షమీమ్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ పాల్గొన్నారు.



డాక్టర్ ఇంద్రజను సత్కరిస్తున్న కెబిఎన్ కళాశాల యాజమాన్యం

విద్యుత్ బిల్లులు దహనం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యుత్తు ట్రూఅప్, ఇందనపు చార్జీల భారాలు రద్దు చేయాలని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం గొల్లపాలెం గట్టు వాటర్ ట్యాంక్ రోడ్డులో సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లుల దహనం కార్యక్రమం జరిగింది. అనంతరం బోయి సత్యబాబు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచమన్న ముఖ్యమంత్రి మాటకు కట్టుబడి ఉండాలన్నారు. ఐదు నెలల్లోనే రూ. 15 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారాలు మోపి భారాలు వేయడంలో ప్రపంచ రికార్డులని కూటమి ప్రభుత్వం బద్దలు కొట్టిందని విమర్శించారు. కరెంట్ షాక్కులతో గతంలో చంద్రబాబు మొన్న జగన్ తర్వాత కూటమి ప్రభుత్వానికి ప్రజల షాక్ కాయమన్నారు. ధరలు అదుపు చేయడం చేతకాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారాల మోపడంలో పరుగులు తీస్తున్నాయన్నారు. విద్యుత్ చార్జీల ఎవరాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు బి. రాజు, డివిజన్ నాయకులు పి.రాజు పాల్గొన్నారు.



నిరసన చేస్తున్న బోయి సత్యబాబు, స్థానికులు

వ్యాసరచన పోటీల్లో రాకేష్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - భవానీపురం : ఇటీవల జరిగిన శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో చిట్టినగర్ కెవిఎల్ రావు నగర్ ప్రాంతంలోని రాకేష్ హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి. రావు నేతృత్వంలో విద్యార్థులకు అభినందన కార్యక్రమం జరిగింది. విజయవాడ సీతారామపురంలోని శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ ఏడాది సెప్టెంబర్ 28వ తేదీన "భగవంతుడే నిజమైన స్నేహితుడు" అనే అంశంపై రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అందులో ఇంగ్లీష్ వ్యాసరచనలో రాకేష్ స్కూల్ నుంచి పి. గురునాగసాయి (8వ తగతి) ప్రథమ బహుమతి, ఎస్.కె. మొమినా (9వ తరగతి) ద్వితీయ, ఎస్.కె. అఫీషా ఫిరదోస్ (9వ తరగతి) తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. తెలుగు వ్యాసరచనలో బి. సాయి మహాలక్ష్మి (10వ తరగతి) ప్రథమ, సిహెచ్. భార్గవ్ (8వ తరగతి) ద్వితీయ, కె. సాయి ప్రవళిక (9వ తరగతి) తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. జిల్లా ప్రథమ బహుమతిని బి సాయి మహాలక్ష్మీ (10వ తరగతి) విద్యార్థిని సాధించటం చాలా అభినందనీయమని డాక్టర్ ఎన్.వి. రావు తెలిపారు. మంగళవారం శ్రీ సత్యసాయి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా వారు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. స్కూల్ యాజమాన్యానికి అభినందన పత్రాన్ని ప్రిన్సిపాల్, డైరెక్టర్ డా. ఎన్.వి. రావుకి నిర్వాహకులు అందజేశారు.




చంద్ర రాజకుమారికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

చంద్ర రాజకుమారికి ఘన నివాళి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అమరజీవి చంద్ర రాజకుమారి ఆరో వర్ధంతి కార్యక్రమం మంగళవారం పాతబస్తీలోని 53వ డివిజన్ పార్టీ కార్యాలయం వద్ద జరిగింది. మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు కొరగంజి దుర్గాంబ, జిల్లా మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి బంక రూన్సీ లక్ష్మి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలుగా మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన రాజకుమారి స్ఫూర్తితో మహిళలపై ఈనాడు జరుగుతున్న అన్యాయాలపై మహిళలు ఉద్యమించవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. స్థానిక మహిళా నాయకులు నివాళులర్పించారు. నగర సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టు రమణారావు, డివిజన్ సహాయ కార్యదర్శి రాయిన గురునాథం ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఆకులకు పలువురు పరామర్శ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఎంతో బంగారు భవిష్యత్తు ఉన్న తనయుడు డాక్టర్ ఆకుల రాజ్‌కుమార్ ఆకస్మిక మృతితో బాధపడుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్‌ను మంగళవారం అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కొలనుకొండ శివాజీ పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. కాగా ఆకుల శ్రీనివాస్‌ను మాజీ పార్లమెంట్ సభ్యులు లగడపాటి రాజగోపాల్ పరామర్శించారు. ఆకుల కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియచేశారు.



ఎంఎల్ఏ పర్యటన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని రంగనాయక స్వామి బజార్, మహాలక్ష్మి అమ్మవారి వెండి దేవాలయం వీధి, బొడ్డాయి బజార్, పాతపేట గడ్డ తదితర ప్రాంతాల్లో మంగళవారం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్, మున్సిపల్ అధికారులు సచివాలయ అధికారులు సిబ్బంది స్థానికులతో కలిసి పర్యటించారు. స్థానికులను సమస్యలడిగి తెలుసుకున్నారు. అద్దాల బజార్ ఆంజనేయ స్వామి ఆలయం నుండి ఒవిఆర్ అపార్ట్‌మెంట్ వరకు నూతన రోడ్డు అభివృద్ధి చేయాలని స్థానికులు కోరగా మున్సిపల్ కమిషనర్‌కు ఈ రోడ్డు ప్రతిపాదనలను పంపాలని సూచించారు. బొడ్డాయి బజార్లో పారిశుధ్య నిర్వహణ సమస్యను స్థానికులు తెలిపారు. సమస్య ఉత్పన్నం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని శానిటరీ అధికారులకు ఆదేశాలిచ్చారు. రంగనాథ స్వామి గుడి నుండి పాతపేట గడ్డ వరకు ప్రధాన వీధిని దశలవారీగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

వలంటీర్లను మోసగించిన కూటమి ప్రభుత్వం

రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్ర బాబు

ప్రజాశక్తి - విజయవాడ : వలంటీర్లను ఎన్డీయే కూటమి ప్రభుత్వం నమ్మించి గొంతు కోసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్ర బాబు విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వాలంటీర్లకు న్యాయం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలంటీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 50 గంటల ఆత్మ గౌరవ దీక్ష రెండో రోజు హనుమాన్ పేట దాసరి భవన్ వద్ద కొనసాగింది. ఈ సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వలంటీర్లకు న్యాయం చేస్తానని 10వేలు గౌరవ వేతనం ఇస్తామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో వలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవింద రాజులు, మమత, సరోజిని, రాజేష్, వాసు, శిరీష, జంగాల చైతన్య కుమార్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి శిక్షణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులు పాటు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మండల విస్తరణ అధికారి కె.పద్మావతి అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభమైంది. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో పాటు గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, మండల ప్రత్యేకాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. 150 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. మొదటి రోజు ఉదయం పరిచయ కార్యక్రమాలతో మొదలై గ్రామాల అభివృద్ధిలో గ్రామ పంచాయతీల పాత్ర, వాటి ఆర్థిక వనరుల ఏర్పాటు, గ్రామపంచాయతీలలో మెరుగైన సేవలందించటంలో సిబ్బంది విధి విధానాలు గురించి మాస్టర్ ట్రైనర్ ఎస్.లింగయ్య, జి.శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమములో మండల విద్యాశాఖాధికారి ఎల్.చిట్టిబాబుగారు, పంచాయతీరాజ్ ఏఈ కె.శ్రీనివాసరావు, వెలుగు ఏపిఎం ఎన్.వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ స్వామినాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి తదితర మండల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి - తిరువూరు : కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రస్సల్ ఫోరం సిజిఆర్ ఎఫ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు మంగళవారం తిరువూరులో జరిగింది. సిజిఆర్ఎఫ్ ఛైర్మన్ ఎన్.విక్టర్, ఇమ్మానుయేల్, ఫోరం సభ్యులు ఎం.మురళీమోహన్‌రావు పాల్గొని వినియోగదారుల నుండి వచ్చిన సమస్యలను తెలుసుకున్నారు. వాటి పరిష్కారం కూడా వెంటనే చేయటంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారు. నూజివీడు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.సత్య నారాయణ, ఎడిఇ పి.రామకృష్ణ, తిరువూరు పట్టణ ఎఇ జె.కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షనర్ల దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎనిమిదో వేతన సంఘాన్ని నియమించాలని, మారుతున్న ధరలకనుగుణంగా వేతనాల్లో ఉన్న వ్యత్యాసాలను సరిచేయాలని పెన్షనర్లు తీర్మానించారు. మంగళవారం అఖిల భారత పెన్షనర్ల దినోత్సవ వేడుకలు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. కె.వెంకటప్పయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కమ్యూటేషన్ పరిధిని పన్నెండు సంవత్సరాలకు తగ్గించాలని, వివిధ రాష్ట్రాలలో ఉన్న వేతనాలను కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు వ్యత్యాసాన్ని సరిచేయాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి టి.వి.కృష్ణారావు నివేదికను సమర్పించారు. ముఖ్య అతిథిగా నగరంలోని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ ఎస్.బాలకృష్ణ, డి.ఎస్.బి, డి.ఎం మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పెన్షనర్లు వారి ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో తెలియజేస్తూ ముఖ్యంగా మెదడుకు సంబంధించిన షార్ట్ మెమరీ లాస్, నరాలబలహీనతలు, బి.పిని కట్టడిచేసుకొనే విధానం రాకుండా ఉండాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. **కంచికచర్ల :** డిఎస్ నకార కృషి మూలంగా ప్రభుత్వ పెన్షనర్స్ గౌరవప్రదమైన జీవితాన్ని గడుపుతున్నారని తహశీల్దార్ జ్ఞాహవి పేర్కొన్నారు. కంచికచర్ల పెన్షనర్స్ భవన్‌లో 2025 క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్, రిటైర్డ్ అసిస్టెంట్ ట్రెజరీ అధికారి పి.వి.రామన్‌రావు ఎస్‌బిఐ మేనేజర్ గోపి మాట్లాడారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని ఎన్ఎస్పి వర్క్ షాప్ లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ పదవి విరమణ చేసిన ఉద్యోగులు వయసు రీత్యా పదవి విరమణ చేశారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల క్యాలెండరును ఆవిష్కరించారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి జగ్గయ్యపేట: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల స్మైల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో బుధవారం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, బిగ్ టీవీ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు స్మైల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది. ఈ వైద్య క్యాంపులో ఆర్థోపెడిక్, జనరల్ సర్జన్, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, కార్డియాలజీ, డెంటల్ వంటి సేవలు అందించబడటం జరుగుతుంది కాబట్టి పర్సనల్ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'భూ సమస్యలను పరిష్కరించుకోండి'

ప్రజాశక్తి - గంపలగూడెం: ఆర్లపాడులో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో 66 అర్జీలు వచ్చినట్లు మండల రెవెన్యూ ఆఫీసర్ వీరభద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులనుదేశించి తహశీల్దార్ వడ్డేశ్వరం రాజకుమారి మాట్లాడుతూ సరిహద్దు తగాదాలు ఆన్లైన్ తదితర అంశాల్లో దీర్ఘకాలికంగా నిలుపుదల చేసుకోవద్దని వెంటనే తమ దృష్టికి తెస్తే, పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సభలో సర్వే 51 అర్జీలు ఆర్ఆర్ కింద 11 అర్జీలు వచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోరకుల త్రివేణి, ఎంపిటిసి గడ్డం మరియమ్మ, టిడిపి గ్రామ అధ్యక్షుడు కిలారు కిషోర్ పాల్గొన్నారు.

నరుకుళ్లపాడులో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : తిరువూరు డివిజన్ రెడ్డిగూడెం మండలం నరుకుళ్లపాడు గ్రామంలో సర్పంచ్ నూనె అప్పిరెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సదస్సులో రైతులు, తహశీల్దార్ జె.సుశీలదేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య విఆర్‌ఒ శ్రీనివాసరావు, సర్వేయర్ వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. పట్టాదారు పాసుపుస్తకాల కొరకు 05 అర్జీలు సర్వే కొరకు 5 అర్జీలు కులధ్రువీకరణ పత్రాలు 2 వచ్చాయి. దానిలో సర్వే అర్జీల్లో 4, కులధ్రువ పత్రాలు 2 రెవెన్యూ సదస్సులోనే తహశీల్దార్ వారు అప్పటికప్పుడు సర్వే చేయించి సమస్య పరిష్కరించారు. దీనిలో ఎంపిటిసి సభ్యులు నూనె రమాదేవి, పిడపర్తి రామిరెడ్డి, పాములపాటి సుందరరామిరెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలంపిలుస్తోంది'

ప్రజాశక్తి - తిరువూరు: తిరువూరు మండలంలోని ఎర్రమాడు, పెద్దవరం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి పి.పద్మ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వరిలో నారుమడి తయారీ విధానం, ఆరోగ్యవంతమైన నారు పెంచడానికి ఆమె రైతులకు సూచించారు. ఐదు సెంట్ల నారుమడికి రెండు కిలోలు నత్రజని, కిలోచొప్పున భాస్వరం, పొటాషియం ఎరువులను దుక్కిలో వేయాలన్నారు. జింకు లోపాన్ని గమనిస్తే లీటర్ నీటికి రెండు గ్రాముల జింకు సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారి చేయాలని చెప్పారు. విత్తిన పది రోజులకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు సెంటు నారుమడికి 160 గ్రాములు చొప్పున వేయాలని, లేదా క్లోరోపైరిఫాస్ రెండు మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి విత్తిన పది రోజులకు, 17 రోజులకు పిచికారి చేయాలని ఆమె రైతులకు వివరించారు. నారు తీయడానికి ఏడు రోజుల ముందు సెంటు నారుమడికి 160 గ్రాముల కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకలో కలిపి పలుచగా నీరు ఉంచి వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దవరం గ్రామ సర్పంచ్ గద్దె అప్పారావు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు బి.శివ పార్వతి, ఎర్రమాడు, పెద్దవరం గ్రామాల రైతులు పాల్గొన్నారు.



ఉయ్యూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-ఉయ్యూరు: పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. జాతీయ పెన్షనర్స్ దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఉయ్యూరు యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం నాగళ్ల రాజేశ్వరమ్మ- జానకిరామయ్య విజ్ఞాన కేంద్రం ఆవరణలో జరిగిన సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడారు. పెన్షనర్లకు రావలసిన బకాయిలు ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకువెళ్లానని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా దఫాలుగా చెల్లించాలని సూచించానన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో మాట్లాడతానని పేర్కొన్నారు. సైబర్ నేరాలు, మోసపోతున్న పరిస్థితులు, జాగ్రత్తలను విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఏపి ట్రాన్స్కో డీఎస్పీ కె.ధర్మేంద్ర తెలిపారు. పెన్షనర్లకు సంబంధించి కోర్టుల్లో ఉన్న కేసులకు సంబంధించి హైకోర్టు న్యాయవాది టీవీబీ రాజేశ్వరరావు మాట్లాడారు. రిటైర్డ్ ఎంఈవో కేప విశ్వమోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఫైనాన్షియల్ అడ్వయిజర్, లయన్స్ క్లబ్ జోన్ చైర్పర్సన్ ఎండి ఇస్మాయిల్, డి.ప్రసాద్, ట్యాక్స్ కన్సల్‌టెంట్ సిహెచ్.మురళి, ఎస్టీవో ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** ఏపీ ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ దివి యూనిట్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా పెన్షనర్స్ డే మంగళవారం అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఆకుల హరిప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ పెన్షనర్ల ఆకాంక్ష లు కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోందని తెలిపారు. గత ఐదేళ్లలో పెన్షనర్లు ఎదుర్కొన్న సమస్యలు పునరావృతం కాకుండా కూటమి ప్రభుత్వం పెన్షనర్లకు అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పెన్షనర్లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో దివి యూనిట్ అధ్యక్షులు ఎం.రామకృష్ణ, కార్యదర్శి అబ్దుల్ అజీజ్, ట్రెజరర్ రేపల్లె నాగేశ్వరరావు, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కాశీభట్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



అవనిగడ్డలో...



గన్నవరంలో సైకిల్ ర్యాలీ

ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్ర ప్రభుత్వం క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళ వారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పి.ఉమాదేవి ర్యాలీ ప్రారంభించారు. వ్యాయామ విద్యా సహాయకులు ధనియాల నాగరాజు పర్యవేక్షించారు. జీవ శాస్త్ర అధ్యాపకులు నాగేంద్ర పాల్గొన్నారు. బాలుర ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు గన్నవరం ప్రధాన రహదారుల వెంట 'ఆరోగ్యంగా ఉండండి అందమైన జీవితాన్ని కలల కనండి' అనే నినాదంతో ఫిట్ ఇండియా ర్యాలీ కొనసాగింది.



వెండి నాగపడగ బహూకరణ

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి కైకలూరుకు చెందిన సాయికృష్ణ, శ్రీదేవి దంపతులు 428 గ్రాముల వెండి నాగపడగ బహూకరించారు. ఆలయ అధికారులు దాతలను సత్కరించారు.

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు


ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మచిలీపట్నంలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించే వాహనదారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. మంగళవారం నగరంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం ప్రధాన కూడళ్లు కోనేరు సెంటర్, నాయుడు బట్టి సెంటర్లలో స్కూలు, కాలేజీలకు ప్రయాణికులను చేరవేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను ఆటోడ్రైవర్లకు వివరించారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణిస్తే వారిపై చట్ట



ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: ఏపీ పీసీసీ ప్రెసిడెంట్ వైయస్ షర్మిల పుట్టినరోజు సందర్భంగా 60 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పామర్రు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మొవ్వా మోహన్‌రావు ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ క్లబ్‌లోని 60 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ



సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆదివాసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు భుజంగం నాయక్, చాగంటి సాంబిరెడ్డి (అంజిరెడ్డి) తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నరేష్‌కుమార్

12 మందికి ఉద్యోగావకాశం

ప్రజాశక్తి-గన్నవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డిఆర్‌డిఎ - సీడాప్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గన్నవరం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం గన్నవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.నరేష్‌కుమార్, గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.పద్మావతి పర్యవేక్షించారు. ఈ మొత్తంగా 21 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా వారిలో 12 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా నియామకాధికారి తుర్లపాటి మధు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ సుజిత్ పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చల్లపల్లి: స్టేట్ లెవెల్ లో గోల్డ్ మెడల్స్ గెలుచుకుని నేషనల్ లెవెల్‌కి అర్హత సాధించిన ఆరుగురు విద్యార్థులు ఈ నెల 7, 8, 9 తేదీల్లో హర్యానాలో జరిగిన 25వ స్యా మార్షల్ ఆర్ట్స్ నేషనల్ గేమ్స్‌లో చల్లపల్లి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు నలుగురు పాల్గొనగా ఇద్దరు పతకాలు సాధించారు. మోటుపల్లి మనోజ్ఞ మాన్వి సిల్వర్ మెడల్, తోటా శృతి బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నారు. విజేతలను మంగళవారం ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ మద్దినేని మురళీకృష్ణ, రీజనల్ ఇంఛార్జ్ రాజేష్‌బాబు, ప్రిన్సిపల్ డి సురేష్, కోచ్ కె.సుబ్బు, ఎస్.జాహ్నవి అభినందించారు.





భూ సమస్యలపై అర్జీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని చిత్రం గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో భూ సమస్యల అర్జీలను అధికారులకు రైతులు అందజేశారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి భూ సమస్యలు ఉన్న తమ సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శివకుమార్, వీఆర్వో రవి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గన్నవరం: బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామంలో సిపిఎం నాయకుడు, మాజీ సర్పంచ్ డాక్టర్ కోటే ఏసుపాదం మూడో వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. నవీన్ డెంటల్ కేర్ దంత వైద్యశాలకు చెందిన వైద్యులు పాల్గొని రోగులను పరీక్షించి మందులు అందజేశారు. పేస్టులు కూడా



ఇచ్చారు. ఆపరేషన్లు అవసరమైన వారిని ఆసుపత్రికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బర్రె లెనిన్, మేరుగు దేవయ్య, పరిమి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు. తొలుత ఏసుపాదం చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. పార్టీ అభివద్ధి కోసం ఆయన చేసిన సేవలను లెనిన్ గుర్తు చేశారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-గూడూరు: క్రీస్తు బోధనలు అనుసరణీయమని ప్రతిఒక్కరూ పొరుగు వారి పట్ల ప్రేమ, కరుణ, దయ కలిగి వుండాలని క్రైస్ట్ ఫెలోషిప్ మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవ.డా.యం.జోసఫ్ అన్నారు. మల్లవోలు గ్రామం యానాదుల కాలనీలో క్రైస్ట్ ఫెలోషిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంద మందికి వృద్ధులకు దుప్పట్లు, చీరలు, 50 మంది చిన్నపిల్లలకు బట్టలు అందించి ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ జాహ్నవీ జొసఫ్, రెవ.కె.హనోక్, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక బైపాస్ రోడ్‌లోని గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ ప్రార్థనా మందిరంలో పాస్టరు సజ్జా బర్నబాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు పాల్గొని సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించి అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ స్టేడియం ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు జగన్మోహన్‌రావు, దైవసేవకులు సజ్జా జీవన్‌రాణి, సజ్జా ప్రవీణ్, అప్పికట్ల జాషువా, నేలపాటి సామ్యేలు, విశ్వాసులు పాల్గొన్నారు.



గుడివాడలో మాట్లాడుతున్న రావి వెంకటేశ్వరరావు



వృద్ధుల దినోత్సవం

ప్రజాశక్తి-పమిడిముక్కల: వృద్ధుల దినోత్సవాన్ని పమిడిముక్కల మండల వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు యోబు అన్న ఆధ్వర్యంలో మంగళవారం సాయిబాబా మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

14 మంది జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-ఉయ్యూరు: చినఓగిరాల శివారు పొలాల్లో చిత్తులాట ఆడుతున్న వారిపై మంగళవారం తన సిబ్బం దితో దాడిచేసి 14 మందిని అరెస్ట్సేసి వారివద్ద నుండి రూ.1.46 లక్షల నగదు, 8 మోటార్ సైకిళ్ల స్వాధీనపరుచుకున్నట్టు ఉయ్యూరు రూరల్ ఎస్సై కె. సురేశ్ బాబు తెలిపారు. పొలాల్లో చిత్తులాట ఆడుతున్నరన్న సమాచారం మేర రైతులు, కూలీల వేషాధారణలో వెళ్లి చిత్తులాడుతున్న వారిని పట్టుకున్నట్టు తెలిపారు.

డిప్యూటీ సిఎంకు రైతు వినతి

ప్రజాశక్తి మంగళగిరి

అనంతపూర్ జిల్లా హిందూపురం నుండి రైతు సమస్యలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలవటానికి 760 కిలోమీటర్ల ప్రయాణం చేసి నవీన్ అనే రైతు మంగళగిరి జనసేన కార్యాలయానికి సోమవారం చేరుకున్నారు. రైతు అక్కడే ఉండడంతో మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బయటకు వస్తున్న సమయంలో రైతు నవీన్ వినతిపత్రం అందజేశారు. డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించి తగిన పరిష్కారం చేస్తానని రైతుకు హామీ ఇచ్చారు.

ఉద్యోగ అవకాశాలపై అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ.సి.ఈ విభాగం అలుమ్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో 'పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు' అనే అంశంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రామినెంట్ అలుమ్ని ఈ.సి.ఈ విద్యార్థి కొండారెడ్డి సీనియర్ మెంబెర్ అఫ్ టెక్నికల్ స్టాఫ్ సిలికాన్ డిజైన్ ఇంజనీర్ ఎఎమ్‌డి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బెంగుళూరు ఎన్.రాజ్‌గోపాల్ మెంబర్ అఫ్ టెక్నికల్ స్టాఫ్ సిలికాన్ డిజైన్ ఇంజనీర్ ఎఎమ్‌డి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బెంగుళూరు పి.ఆనంద్ సీనియర్ సిలికాన్ డిజైన్ ఇంజనీర్ ఎఎమ్‌డి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బెంగుళూరు వారు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ పరిశ్రమల్లో నైపుణ్యం ఉన్న ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీర్లకు మంచి డిమాండ్ ఉందని, విఎల్‌ఎస్‌ఐలో విప్లవ నైపుణ్యం కలిగిన ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్లకు ఉత్తేజకరమైన కెరియర్ అవకాశాలున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు కళాశాల ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ జి.శ్రీనివాసులు, అలుమ్ని కో ఆర్డినేటర్ టి.అనిల్ రాజు, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ఎమ్.శివ శంకర్‌రావు పాల్గొన్నారు.

మేజర్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఏకగ్రీవం

ప్రజాశక్తి - నందిగామ : కంచల మేజర్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్‌గా నందిగామ శివారు హనుమంతుపాలెం గ్రామానికి చెందిన రాటకొండ చంద్రశేఖర్‌ను డబ్ల్యూపిఏ అధ్యక్షులు ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు. ఇటీవల జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో ఏకపక్షంగా టిసి సభ్యులుగా ఎన్నికైన వారు డబ్ల్యుఏ అధ్యక్షులను మూడు గంటలకు ఎన్నుకున్నారు. ఆ ఎన్నికల పరిశీలకులు శ్రీనివాసరావు నియామక పత్రాలను అందజేశారు. మంగళవారం నందిగామ ఆర్‌డిఓ కార్యాలయంలో ఆర్‌డిఓ కె.బాలకృష్ణ ఎన్నికల పరిశీలకులు వెంకట్, స్థానిక తహశీల్దార్ సురేష్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. డబ్ల్యూఏ అధ్యక్షులుగా ఎన్నికైన వారు రాటకొండ చంద్రశేఖర్‌ను పలువురు సత్కరించారు.

డిసిల కార్యవర్గాలు ఏకగ్రీవం

ప్రజాశక్తి - వత్సవాయి : డిస్ట్రిబ్యూటరీ కమిటీ జగ్గయ్యపేట ఎన్ఎస్పి పరిధిలో గల డీసీ 1 కమిటీ ముల్లపాడు నీటి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఏలూరి గోపాలరావు డిసి 1 చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్‌చైర్మన్‌గా వత్సవాయి మండలం మంగొల్లు నీటి సంఘం అధ్యక్షుడిగా మన్నె నారాయణరావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏలూరి గోపాలరావు, మన్నె నారాయణరావు ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతయ్యవారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు, మైనేని రాధాకృష్ణ, కమతం బ్రహ్మానందరావు, గుత్తా హనుమంతరావు, బొల్లం పురుషోత్తం, (మిల్క్) తదితరులు పాల్గొన్నారు. దాములూరు కెనాల్ చైర్మన్‌గా వత్సవాయి మండలం వేములనర్వ గ్రామానికి చెందిన చిట్టూరి సుభాష్, వైస్ చైర్మన్‌గా జగ్గయ్యపేట నియోజకవర్గం, నందిగామ మండలం, దాములూరు గ్రామానికి చెందిన చింతోటి సాంబశివరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వీరు జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్యను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతయ్య వారిని అభినందించారు. **కంచికచర్ల :** కంచికచర్ల ఎన్ఎస్‌పి డిసి చైర్మన్‌గా గొట్టుముక్కల గ్రామానికి చెందిన గోగినేని కాళేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా నన్నప నేని లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నరసింహారావు అసిస్టెంట్ ఎన్నికల అధికారి ఎం.నాగరాజు నాయక్ తెలిపారు. స్థానిక ఎన్ఎస్పి డి.ఈ.ఈ కార్యాలయంలో మంగళవారం డిసి చైర్మన్ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులతో పాటు ఇరిగేషన్ డిఇ శివ నాగిరెడ్డి పాల్గొన్నారు. డిసి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు పోటీ లేకపోవడంతో గోగినేని కాలేశ్వరరావు, నన్నపనేని లక్ష్మి చైర్మన్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. **వీరులపాడు :** మూలపాడు మేజర్ ఇరిగేషన్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఎన్నికల అధికారి వి హెచ్ శైలజ పేర్కొన్నారు. మండల పరిధిలోని 7 మేజర్ ఇరిగేషన్ కెనాల్ అధ్యక్షులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. అనంతరం డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులుగా గ్రామానికి చెందిన కాపా రాంబాబు నామినేషన్ వేశారు. ఒకే నామినేషన్ వేయడంతో అతన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెల్లంకి గ్రామానికి చెందిన కోట రామారావును ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌పి ఎఈ నరేష్ బాబు పలువురు అధికారులు, టిడిపి మండల అధ్యక్షులు కె.శ్రీనివాసరావు భారత రెడ్డి పసిలేటి పుల్లారావు కుటుంబరావు, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్స్ ఇబ్రహీంపట్నం మదర్ థెరిస్సా ఆటో డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) సర్వ సభ్య సమావేశం ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌లో హైదరాబాద్ రూట్ బస్టాప్ వద్ద ఇబ్రహీంపట్నం మదర్ థెరిస్సా ఆటో డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ప్రెసిడెంట్ ఆర్.చంటి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మహేష్, సీనియర్ నాయకులు ఎ.విఠల్‌రావు మాట్లాడుతూ ఆటో కార్మికులు ప్రజా రవాణా వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నారు. చదువుకున్నా ఉద్యోగాలు లేక ఎవరిపై ఆధారపడకుండా స్వయం ఉపాధి పొందుతూ వేలాది మంది ఈ రంగంలో జీవిస్తున్నారు. నిత్యం ప్రమాద పరిస్థితులను కూడా ఎదుర్కొంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. అయినా ఎలాంటి గుర్తింపు లేదు. సంక్షేమ పథకాల అమలు కోసం, నిత్యం ఎదుర్కొంటున్న కేసులు, ట్రాఫిక్ సమస్యలపై చర్చించి భవిష్యత్‌లో ఆటో డ్రైవర్స్ యూనియన్ సిఐటియు



మాట్లాడుతున్న మహేష్

సమస్యలపై పోరాటం చేస్తుందని తెలిపారు. అనంతరం ఇబ్రహీంపట్నం మదర్ థెరిస్సా ఆటో డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) నూతన కమిటీ 10 మందితో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడుగా ఎం.మహేష్ అధ్యక్షునిగా ఆర్.చంటి, వైస్ ప్రెసిడెంట్‌గా మెట్టు గోపి చందు, సెక్రటరీగా ఎస్‌కె చిన్న, నాగుల్ మీరా, జాయింట్ సెక్రటరీగా జి.ప్రభాకర్, కోశాధికారిగా ఎం.అజయ్ కమిటీ సభ్యులు వై.మహేష్, ఎన్.రాజు, ఎస్‌కె అబ్దుల్లా, శివ, ఎస్‌కె జానా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నీటి సంఘాల అధ్యక్షుడిగా కానూరి

ప్రజాశక్తి - గంపలగూడెం : రెండో జోన్ డి-6 పరిధిలో ఉన్న గంపలగూడెం డిస్ట్రిబ్యూటరీ కమిటీ ప్రెసిడెంట్‌గా, పెద్ద కొమెర గ్రామానికి చెందిన కానూరి హనుమంతరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియలో భాగంగా, పలు దశలు పూర్తయిన విషయం తెలిసిందే. అందులో డీ-6 సికి సంబంధించి, 5 నీటి సంఘాల యాజమాన్యాలు అధ్యక్షుడిని ఎన్నుకుంటాయి. మంగళవారం స్థానిక మండల పరిషత్‌లో జరిగిన ఎన్నికల ప్రక్రియలో ప్రెసిడెంట్‌గా, కానూరి హనుమంతరావు, ఉపాధ్యక్షుడిగా, మోటకట్ల రాజారెడ్డి



ఏకగ్రీవమయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ (న్యాయ నిర్ణీత) అధికారి ఎ.రవీంద్రరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు రేగళ్ల వీరారెడ్డి, దిరిశాల వెంకటకృష్ణ రావు, టిడిపి సీనియర్ నాయకులు సిహెచ్.రాజేశ్వరరావు, పలు గ్రామాల నాయకులతో పాటు, తహశీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి, మండల రెవెన్యూ ఆఫీసర్ వీరభద్రరావు, పలువురు విఆర్‌ఓలు, మొత్తంగా మంగళవారంతో నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియలో అన్ని సంఘాలు ఏకగ్రం కావడం విశేషం.

ప్రయాణీకులతో మర్యాదగా మెలగాలి: సిఐ

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రయాణికుల పట్ల ఆటో డ్రైవర్లు మర్యాదపూర్వకంగా మెలగాలని నందిగామ రూరల్ సీఐ డీ చవాన్ సూచించారు. కంచికచర్ల ఎన్‌జిఓ హోంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కంచికచర్ల మండల స్థాయి ఆటో కార్మికుల అవగాహన కార్యక్రమం జరిగింది. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో సిఐ చవాన్ మాట్లాడారు. ప్రజా రవాణా రంగంలో ఆటో కార్మికులు కీలక బాధ్యత వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రయాణికుల పట్ల ఆటో కార్మికులు దురుసుగా ప్రవర్తించకూడదని సూచించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని, ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఆటో కార్మికులు ట్రాఫిక్ అంతరాయం లేకుండా నిర్దేశిత ప్రాంతంలో మాత్రమే ఆటోలను నిలపాలని సూచించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ చలానా పేరుతో ఆటో డ్రైవర్లను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.



మాట్లాడుతున్న సిఐ చవాన్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికులపై వేధింపులు పెరిగాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు దుర్గారావు, సిఐటియు మండల కార్యదర్శి బెజ్జం భూషణం, గొట్టిముక్కల నందిగామ వెల్లంకి పెరకలపాడు గ్రామాల ఆటో స్టాండ్ అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై శిక్షణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ అంశంపై మంగళవారం మండలంలోని వివిధ మండల స్థాయి అధికారులకు, గ్రామ సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులు (గ్రేడ్ 1-4), సచివాలయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణా తరగతులను ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ నిధులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శిక్షణా సంస్థ అధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ ఆవశ్యకత, పంచాయతీ అభివృద్ధి సూచిక, లోకల్ ఇండికేటర్ ఫ్రేమ్ వర్క్, జి.పి.డి.పి.ఆక్టివిటీస్ గురించి, 9 థీమ్స్ పేదరికం లేని మెరుగైన జీవనోపాధులు కలిగిన, ఆరోగ్యవంతమైన, బాలహిత, సమృద్ధిగా నీరు కలిగిన, పచ్చదనం పరిశుభ్రత, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఎపిఎస్ ఐఆర్‌డి జాయింట్ డైరెక్టర్ వర ప్రసాద్



మాట్లాడుతున్న ఎంపిడిఓ సునీత శర్మ

మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను సక్రమంగా రూపొందించుకొని అమలు చేయడం ద్వారా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించటం గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు పాలడుగు జ్యోత్స్న హాజరయ్యారు. ఎంపిడిఓ సునీత శర్మ , ఈ ఓ (పి.ఆర్ ఆర్.డి) మనోజ్ కోర్సు డైరెక్టర్, సహాయ కోర్సు డైరెక్టర్‌గా వ్యవహరించారు.

విరాళం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైకిల్ షెడ్ నిర్మాణానికి కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ రూ. 5వేలు, సత్య కిరణ్ అండ్ ల్యాబ్ నిర్వాహకులు కాలసాని నాగేశ్వరరావు తన అమ్మమ్మ మొగిలి పువ్వు బాపనమ్మ జ్ఞాపకార్థంగా విరాళం మంగళవారం ప్రధానోపాధ్యాయులు లక్ష్మికి అందజేశారు. వైసిపి నాయకులు మూడు దుర్గారావు, రాజ్ మహమ్మద్, పరసా నెహ్రూ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వేణుగోపాలుడిని దర్శించుకున్న డిప్యూటీ కలెక్టర్

ప్రజాశక్తి - గంపలగూడెం: జిల్లా డిప్యూటీ కలెక్టర్ (అటవీ శాఖ సర్వే అండ్ సెటిల్మెంట్ అధికారి) ఎ.రవీంద్రరావు నెమలి శ్రీ వేణుగోపాల స్వామిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికిన ఆలయ అధికారులు, సిబ్బంది ఆయన చిత్రపటాన్ని అందజేశారు.

విశ్రాంత గ్రంథాలయాధికారికి సన్మానం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల గ్రంథాలయంలో పెన్షనర్స్ డే వేడుకలు మంగళవారం నిర్వహించారు. సందర్భంగా కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థలో సుదీర్ఘకాలం లైబ్రేరియన్‌గా పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషిచేసిన విశ్రాంత అధికారి రంగిశెట్టి వెంకటేశ్వర్లు కంచికచర్ల గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి అల్లూరి రామచంద్రుడు ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర్లు గ్రంథాలయ సంస్థకు చేసిన సేవలను కొనియాడారు. గ్రంథాలయ పాఠకులు జల్లి కార్ల్, సీతారాములు, పాల్గొన్నారు.

పల్లె సీమల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలో గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందడానికి పంచాయతీ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు ప్రజలు భాగస్వాములు కావాలని గంపలగూడెం ఎంపిడిఓ ఎం.చెన్నయ్య కోరారు. ప్రభుత్వ పంచాయతీరాజ్ ఆదేశాల మేర స్థానిక ఐకెపి కార్యాలయంలో పంచాయితీ సర్పంచులకు కార్యదర్శులు ఇతర సిబ్బందికి రెండు రోజులు పాటు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన చెన్నయ్య మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీల అభివృద్ధిలో గంపలగూడెం మండలం పోటీ పడాలని కోరారు. పంచాయతీ స్థాయిలో సాధించాల్సిన అంశాలపై శ్రమ అనేది తప్పనిసరి అన్నారు. అందుకు అందరూ సమిష్టి కృషి చేయాలని చెన్నయ్య తెలిపారు. శిక్షణలో ఇన్‌స్ట్రక్టర్లుగా ఇఓ అండ్ పిఆర్‌డి బాబురావు, విజయ వర్ధన్, కొంగల అశోక్ కుమార్ ఉన్నారు.

మద్యం దుకాణాలు మూసివేత

ప్రజాశక్తి - తిరువూరు : ప్రభుత్వ లైసెన్సుతో నడుపుతున్న మద్యం దుకాణాలను మంగళవారం ఎంఎల్‌ఎ దగ్గరుండి షాప్‌లను మూయించటంతో సర్వత్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. అనుమతుల్లేని బెల్టుషాపులుంటే ఎక్సైజ్ అధికారులతో మూయించి సంబంధిత వ్యక్తులను అరెస్టు చేయించాల్సిన ఎంఎల్‌ఎ లైసెన్సుడ్ మద్యం దుకాణాలను మూయించటం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మొత్తం తిరువూరు పట్టణంలో ఉన్న నాలుగు లైసెన్స్‌డ్ దుకాణాలకు కొంతమంది టిడిపి కార్యకర్తలతో కలిసి వెళ్లి హడావిడి చేశారు. షాప్‌ల వద్దే కూర్చొని తాగేలా ఏర్పాట్లు చేశారని, బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారని ఎంఎల్‌ఎ ఆరోపించారు. పట్టణంలో స్కూల్ ఉన్న జైభవి సెంటర్లోలో నాలుగు బెల్టు షాపులున్నాయని ఆయన పేర్కొన్నారు. అటువంటప్పుడు ఎక్సైజ్ అధికారులతో దాడులు చేయించాలి తప్ప ఎమ్మెల్యే రంగంలోకి దిగి బెల్టుషాపు పేరుతో ప్రభుత్వం మంజూరు చేసిన అధికార లైసెన్సుడ్ మద్యం దుకాణాలను మూయించే అధికారం లేదని మద్యం షాపుల డీలర్లు చర్చించుకుంటున్నారు.





శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు

శిథిలావస్థలో 'డైట్' భవనం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: రాష్ట్రంలోని 14 జిల్లాలకు చెందిన ఛాత్రోపాధ్యాయులు ఏటా వందలాది మంది అంగలూరు ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్) లో శిక్షణ పొందుతున్నారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాల్లోనే వీరి శిక్షణ దయనీయంగా సాగుతుంది. చిట్టడవిలా మొక్కలు మొలిచి... గదుల్లో స్లాబులు ఊడి పడుతున్నాయి. క్లాసులోనే గబ్బిలాలు తిరుగుతున్నాయి. కరెంట్ వైరింగ్ పైపులు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. బాలురకు అయితే హాస్టల్ లేక అద్దెల దరువు అధికమైంది. బాలికలకు హాస్టల్ ఉన్నా ఆ భవనానికి మొక్కలు మొలిచి కిటికీల్లో నుంచి గదుల్లోకి వస్తున్నాయి. మరుగుదొడ్లు ఉన్నా వాటికి తలుపులు సరిగా లేకుండా పోయాయి. వాడుక నీరే కాదు... తాగునీరు కూడా కరువైంది. ల్యాబ్లో ఫ్లోరింగ్ పగిలిపోయి అస్తవ్యస్తంగా మారిపోయింది. చాలా భవనాల్లో లైట్లు, ఫ్యాన్లు లేవు. ఫ్యాన్ ఉన్నా ఆ గాలికి స్లాబు పెచ్చులు ఊడి తలపై పడుతున్నాయని ఛాత్రోపాధ్యాయులు వాపోతున్నారు.



భవనం చుట్టూ పిచ్చిమొక్కలు



పెచ్చులూడుతున్న స్లాబు

తాగూర్‌కు పరామర్శ

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి మండలంలోని కే కొత్తపాలెం టిడిపి అధ్యక్షులు రవీంద్రనాథ్ తాగూర్‌ను ప్రముఖ పారిశ్రామికవేత్త, విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ చైర్మన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పరామర్శించారు. తొలుత తాగూర్ మాతృమూర్తి వెంకట సుబ్బమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం తాగూర్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎఎన్‌యు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-ఎఎన్‌యు: ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు 2025 జనవరి 26న డిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌నకు ఎంపికయ్యారని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఇంచార్జ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి .దివ్య తేజో మూర్తి తెలిపారు. ఈ మేరకు ఎంపికైన వాలంటీర్లను మంగళవారం ఇన్చార్జి వీసి ఆచార్య కె .గంగాధర రావు, ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కే రత్న షీలా మణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం తదితరులు అభినందించారు. ఈ పరేడ్ కు రాష్ట్రవ్యాప్తంగా పదిమంది విద్యార్థులు ఎంపిక కాగా నాగార్జున విశ్వవిద్యాలయం నుండి ఇద్దరు ఎంపికయ్యారు. వర్సిటీలోని ఆర్కిటెక్చర్ కళాశాల నుంచి ఎం. శిరీష, హిందూ కళాశాల నుంచి సిహెచ్ రుత్విక్ బాబు ఎంపికైనట్టు పేర్కొన్నారు. దేశభక్తి, లౌకికవాదం, జాతీయ సమైక్యతతో పాటు సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములై ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, క్రమశిక్షణలో యూనివర్సిటీ గర్వించేలా ఎదగాలని ఆకాంక్షించారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ ప్రారంభం



నాగాయలంకలో...

ప్రజాశక్తి-నాగాయలంక: స్థానిక మండల పరిషత్ కార్యాలయములో ప్రతి గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బందికి మండల స్థాయిలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఎంపీడీఓ సీతారాం కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామాలు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు సాధించుటకు పేదరికం లేని మెరుగైన జీవనోపాధి, ఆరోగ్యకరమైన గ్రామం, పిల్లలు స్నేహపూర్వక గ్రామం, నీటి సమద్ధి కలిగిన గ్రామం, పరిశుభ్రమైన మరియు హరిత గ్రామం, స్వయం సమద్ధితో మౌలిక సదుపాయాలు గల గ్రామం, సామాజిక న్యాయం మరియు సామాజికంగా భద్రత కలిగిన గ్రామం, సూపరిపాలన కలిగిన గ్రామం, మహిళా స్నేహపూర్వక గ్రామం అనే అంశాలు పై సంబంధిత మండలస్తాయి అధికారులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య అసిస్టెంట్ ఇంజనీర్ కే.కిషోర్, ఎపిఒ ముత్యాలురావు, మండల విస్తరణాధికారి కె.అప్పల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** సుస్థిరాభివద్ధి లక్ష్యాల స్థానికీకరణ అంశంపై మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో శిక్షణ తరగతులను ప్రారంభించారు. మండలంలోని వివిధ మండల స్థాయి అధికారులకు, గ్రామ సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులు (గ్రేడ్ 1-5), సచివాలయ సిబ్బందికి శిక్షణా తరగతులను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ నిధులతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివద్ధి మరియు పంచాయతీ రాజ్ శిక్షణా సంస్థ అధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో సుస్థిరాభివద్ధి లక్ష్యాల స్థానికీకరణ ఆవశ్యకత, పంచాయతీ అభివద్ధి సూచిక, లోకల్ ఇండికేటర్ ఫ్రేమ్ వర్క్, జి. పి. డి .పి ఆక్టివిటీస్ గురించి,9 థీమ్స్ పేదరికం లేని మెరుగైన జీవనోపాదులు కలిగిన, ఆరోగ్యవంతమైన, బాలహిత, సమద్ధిగా నీరు కలిగిన, పచ్చదనం పరిశుభ్రత, స్వయం సమద్ధిగా మౌలిక సదుపాయములు, సామాజిక న్యాయము మరియు భద్రత, సుపరిపాలన, మహిళా స్నేహపూర్వక గ్రామము తదితర అంశములపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివద్ధి ప్రణాళికలను సక్రమముగా రూపొందించుకొని అమలు చేయడం ద్వారా సుస్థిరాభివద్ధి లక్ష్యాలు సాధించటం గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో విజయసారథి, జిల్లా ట్రైనింగ్ ఆఫీసర్ అప్పదాసరి ధర్మరాజు, కార్యదర్శి కేజీఎల్ నరసింహారావు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



గుడ్లవల్లేరులో...

ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక వైద్యసేవలు

గుడివాడ ఎంఎల్ఎ రాము



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ప్రజాశక్తి-గుడివాడ: ఫౌండేషన్లు, ట్రస్టుల భాగస్వామ్యంతో పిపిపి పద్ధతిలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని అలాగే గుండె సంబంధిత మరణాల శాతాన్ని తగ్గించేందుకు సాయశక్తుల కషి చేస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివద్ధి కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇతర కమిటీ సభ్యులు బుధవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన గుడివాడ జోన్స్ దయానంద్, మజ్జి శ్రీనివాస్, చాగంటి పాటి దేవేంద్రుడు, మరీదు కరుణలను ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ నేటి ప్రపంచంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యమనేది చాల ముఖ్యమని రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలందరికీ మెరుగైన వసతులతో ఆరోగ్య భద్రత కల్పించడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు. గుడివాడ ప్రభుత్వాసుపత్రి అంటే ప్రజలకు చిన్న చూపు ఉందని వంద పడకలు ఉన్నా సరిగా వినియోగించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో మార్పులు తీసుకొచ్చేందుకు ఎంత కృషి చేసిన ప్రయోజనం లేకపోతుందని తప్పనిసరిగా మార్పు తీసుకురావాలన్న ఆలోచనతోనే కమిటీని ఏర్పాటు చేశామన్నారు. పిపిపి పద్ధతిలో విజయవంతంగా పనిచేస్తున్న అనేక ఆసుపత్రులను తాను పరిశీలించానని అదే ఆలోచనతో గుడివాడలో కూడా మరిన్ని వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కషి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, పిన్నమనేని బాబ్జీ, గోకవరపు సునీల్, చేకూరు జగన్మోహనరావు, జనసేన పార్టీ నాయకులు సందు పవన్, సాయన రాజేష్, పెర్ని జగన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇందిరా దేవి, వైద్యులు సుగుణావతి, రవి చౌదరి, నర్సింగ్ స్టాఫ్, ఆసుపత్రి ఉద్యోగులు, పలువురు పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.




గృహ హింస చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ: భారత ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వారి ఆదేశాల మేరకు అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాలుగు వారాల పాటు నిర్వహించే నేషనల్ జెండర్ క్యాంపియన్ నయా చేతన 3.0 అమల్లో భాగంగా మంగళవారం వేద కార్యక్రమాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. మొదటి వారంలో వివిధ రకాలైన హెల్ప్ లైన్ నెంబర్లు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెండో వారంలో అవనిగడ్డ జూనియర్ సివిల్ జడ్జి ఎల్ గోపీనాథ్ ఆధ్వర్యంలో బాలికల విద్య మహిళల హక్కులు చట్టపరమైన రక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సనకా రఘురాం ప్రసాద్ ఏజిపి నరహరిశెట్టి ఈశ్వరరావు పాల్గొన్నారు. మూడో వారంలో మండల లీగల్ సర్వీస్ అథారిటీ వారి తరపున ఎంఎల్ఎస్ సి పద్మజ పాల్గొని బాల్యవివాహాల గురించి స్త్రీల హక్కుల గురించి వివరించడం జరిగింది. నాలుగో వారంలో భాగంగా మంగళవారం గహహింస చట్టం బాలికల విద్య బాల్యవివాహాలు భారతీయ నాగరిక సురక్ష సంహిత భారతీయ న్యాయ సంహిత చట్టము ఫోక్సో చట్టం వంటి అంశాలపై కార్యాశాల నిర్వహించారు. ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పామర్రు డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకులు కేఎల్ ప్రభావతి గృహహింస వల్ల జరిగే అనర్థాలు, గహహింస చట్టం వల్ల కలిగే ప్రయోజనాలు, గృహహింస రూపాలు వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఏ వీర కుమారి, మహిళా సాధికారత విభాగ అధిపతి డిఎం రత్నకుమారి పాల్గొన్నారు.

డిసి చైర్మన్‌కు సన్మానం


ప్రజాశక్తి-చల్లపల్లి: సీనియర్ టిడిపి నాయకులు నిడమానూరి దిలీప్‌కుమార్ చల్లపల్లి డీసీ చైర్మన్‌గా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దిలీప్ కుమార్ డీసీ చైర్మన్‌గా ఎన్నిక కావటం ఇది మూడోసారి. ఉపాధ్యక్షునిగా వాడపాలెం నీటి సంఘం అధ్యక్షుడు చిల్లా సీతారామయ్య ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఆడిట్ అధికారి వై.సూర్య భాస్కరరావు వ్యవహరించారు. చైర్మన్, వైస్ చైర్మన్ లను, డీసీ పరిధిలోని నీటి సంఘాల అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావు, మత్తి నాగమల్లేశ్వరరావు, నూకల నరేష్‌కుమార్, చలమలశెట్టి వెంకటరమణారావు, కేసన రమేష్, గంజాల శ్రీరాములు, వేములపల్లి పిచ్చేశ్వరరావు, గొర్రెపాటి దుర్గానాగేశ్వరరావు, భోగిరెడ్డి సాంబశివరావులను టీడీపీ, జనసేన నేతలు సన్మానించారు.



కర్రసాములో విజ్ఞాన్ విహార్‌కు పతకాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: కర్రసాము ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నెల్లూరులో నిర్వహించిన కర్రసాము పోటీల్లో అవనిగడ్డ శ్రీ విజ్ఞాన విహార విద్యార్థులు బంగారు, వెండి పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాలకు చెందిన మూడో తరగతి విద్యార్థి రీశాంక్ మూడు బంగారు పతకాలు సాధించగా ఒకటో తరగతి చదువుతున్న కే ప్రతీక్ ఒక బంగారు పతకం, సిల్వర్ పతకం సాధించగా, ఒకటో తరగతి చదువుతున్న అభిషేక్ రెండు బంగారు, ఒక సిల్వర్ పతకం సాధించినట్లు చెప్పారు. పాఠశాల పిఈటిలు శ్రీనివాసరావు, రాజేష్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.





జాతీయ పోటీలకు ఎంపికైన ఏకత్వ విద్యార్థులతో సౌమ్య

జాతీయ పోటీలకు పొన్నవరం విద్యార్థులు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వా పాఠశాల విద్యార్థులు ఐదో రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా సూర్యవతి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలోని ఓడి చెరువు మండలంలోని విజ్ఞాన్ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జంప్‌రోప్ పోటీల్లో ఏకత్వ పాఠశాల విద్యార్థులు జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించారు. కిలారు ధరణి శ్రీ, కొండూరు సన్నీ ఎండోరెంట్స్ విభాగంలో కాంశ్య, అంకెం పూజిత, శీలం నయన శ్రీ, ఉప్పులూరి రామ్ తేజ్ ఫ్రీ స్టైల్ విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. వీరు జనవరిలో రాజస్థాన్ జంప్ రోప్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిత్యం వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ మనోజ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థుల్లో చదువులతో పాటు క్రీడల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే కార్యక్రమాలను ముున్ముందు మరిన్ని చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు ఉత్తమ శిక్షణనిస్తూ విజేతగా తీర్చిదిద్దుతున్న పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ విజయ్ కుమార్ గోగులమూడిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డీన్ గుత్తా సురేష్, ఉపాధ్యాయులు కిలారు పూజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్షన్ సంస్కరణలను వ్యతిరేకిస్తాం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేశంలోని పెన్షనర్ల ప్రయోజనాలు దెబ్బతీసే సంస్కరణలను వ్యతిరేకిస్తామని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ మచిలీపట్నం డివిజన్ నాయకులు చెప్పారు. పెన్షనర్స్ డే సందర్భంగా స్థానిక గవర్నర్ పేట బీసెంట్ రోడ్ ఎల్ఐసి కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ఎల్ఐసి పెన్షనర్లకు వేతన సవరణ జరిగినప్పుడల్లా పెన్షన్ సవరణ కూడా చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరించాలన్నారు. ఎల్ఐసిలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని పెంచటాన్ని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. కోట్లాదిమంది బీమా వినియోగదారుల ప్రయోజనాలు పరిగణనలో ఉంచుకొని ఎల్ఐసిలో ప్రభుత్వ వాటాల ఉపసంహరణ చేయవద్దన్నారు. బీమా ప్రీమియంపై జిఎస్టి రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిఐసిలో ఉద్యోగులకు వేతన సవరణ చేయాలన్నారు. కనీస పెన్షన్ కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమానికి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. పెన్షనర్స్ డే స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా పెన్షనర్లు అందరూ ఐక్యమై తమ ప్రయోజనాల కోసం పోరాడాల్సి ఉందని చెప్పారు పెన్షన్ హక్కు అని బిక్ష కాదని ప్రభుత్వాలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు పి.కృష్ణ ఎంఎన్ పాత్రుడు ఎన్.గోపాలకృష్ణ సి.ధృవ నారాయణ కె.దుర్గాప్రసాద్ ఎంఎస్‌ఆర్ మూర్తి ఎల్ఐసి ఉద్యోగ సంఘ నాయకులు సిహెచ్.కళాధర్, ఎం.వి.సుధాకర్, ఎన్.శ్రీనివాస్, టి.అశోక్ కుమార్ పాల్గొన్నారు.



మానవహారంగా ఏర్పడిన పెన్షనర్లు

యుటిఎఫ్ టెన్త్ మోడల్ పరీక్ష పేపర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : యుటిఎఫ్ రూపొందించిన యస్.యస్.సీ టెస్ట్ పేపర్స్ మంగళవారం గాంధీనగర్‌లోని ఏ.పీ.యన్.జీ. ఓ హోంలో ఏ.పి.యన్.జీ.ఓ జిల్లా అధ్యక్షులు ఏ.విద్యాసాగర్ ఆవిష్కరించారు. అనంతరం విద్యా సాగర్ మాట్లాడుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో 30 సంవత్సరాలుగా యస్.యస్.సి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా మెటీరియల్ రూపొందిస్తున్నారని అన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యస్.పి.మనోహర్ కుమార్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలు పరిశీలిస్తే 70 శాతం వరకు ఈ టెస్ట్ పేపర్స్ లో ప్రశ్నలు వచ్చాయని ఆయన తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య టెస్ట్ పేపర్స్ రూపకల్పనకు యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ, రాష్ట్ర సంఘం ఎంతో శ్రమ కూర్చి ఈ పేపర్స్ 4 నెలలు ముందుగా అందించడం అభినందనీయం అన్నారు. జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈ పేపర్స్ కావాల్సిన వారు యు టి ఎఫ్ రాష్ట్ర కార్యాలయం లో సంప్రదించాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎన్‌జిఒ నాయకులు డీ.సత్యనారాయణ, పీ.రమేష్, బి.సతీష్ కుమార్, బి.వెంకట రమణ యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.లింగా రెడ్డి, ఏ.గోపాలకృష్ణ, నాయకులు సైదా సాహెబ్, పూర్ణ చంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.



టెస్ట్ పేపర్లు ఆవిష్కరిస్తున్న విద్యాసాగర్, తదితరులు

ధ్యానంతో ఆరోగ్యవంతమైన జీవనం : ఎంఎల్‌ఎ శ్రీరాం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మానసిక, ఆర్థిక ఒత్తిళ్లను ఆందోళనలను తగ్గించుకోవడంలో ధ్యానంతో మంచి ఫలితాలు వస్తాయని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని గౌతమ బుద్ధ పిరమిడ్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ప్రముఖ న్యాయవాది పసుపులేటి సత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో గౌతమ బుద్ధ ధ్యాన మందిరం, పార్క్ వద్ద గౌతమ బుద్ధ పిరమిడ్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ రాజగోపాల్ మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరూ ఏదో ఒక విషయంలో ఒత్తిడికి గురవటం సహజంగా మారిందన్నారు. కొందరు ఆర్థికంగానూ, మరికొందరు అనారోగ్యంగాను, మరికొందరు ఆందోళనలతో పనికి సంబంధించిన, ఉద్యోగాలకు సంబంధించి ఒత్తిడికి గురవుతున్నారు అన్నారు. వీటికి పరిష్కారంగా ప్రశాంత వాతావరణంలో ధ్యానం చేయటం వల్ల మంచి ఫలితాలు వస్తాయని పెద్దలు తెలియజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట వైసిపి ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, పిరోజ్ ఖాన్, కనకదుర్గ అమ్మవారి దేవస్థానం డైరెక్టర్ నంబూరి రవి, ఎస్టీ సెల్ నాయకులు లాహెూరి బద్దు నాయక్ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు..



మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య

దుర్గగుడికి ఎలక్ట్రికల్ వాహనం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దర్శనార్థం వచ్చే వృద్ధ, వికలాంగ యాత్రికులకు సిటీ యూనియన్ బ్యాంక్ వారు రూ.6.88 లక్షల విలువచేసే ఆరు సీటింగ్ సామర్థ్యం కలిగిన 150 ఏ.హెచ్. సామర్థ్యం (6 బ్యాటరీలు) 4 చక్రాల ఎలక్ట్రికల్ వాహనాన్ని ఆలయ ఈవో కె.ఎస్. రామారావుని మంగళవారం కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ వైదిక సిబ్బంది ఈ వాహనానికి పూజలు నిర్వహించగా, ఈవో బ్యాంక్ సిబ్బంది, ఆలయ ట్రాన్స్‌పోర్ట్ సిబ్బందితో కలిసి వాహనం టెస్ట్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రామారావు మాట్లాడుతూ సిటీ యూనియన్ బ్యాంక్, భవానీపురం బ్రాంచ్ వారు వాహనాన్ని అందజేయడం చాలా శుభ పరిణామమన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సిటీ యూనియన్ బ్యాంక్ వారికి అమ్మవారి దర్శనం కల్పించి, ఆలయ వేదపండితులుచే వీరికి వేదాశీర్వచనం కల్పించి, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు, చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిటీ యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ వేమూరి రమేష్ కుమార్, బ్యాంక్ మేనేజర్ హరిహరన్ మరియు బ్యాంక్ సిబ్బంది, ఆలయ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



వాహనాన్ని ఇఓ రామారావుకు అందచేస్తున్న సిటీ యూనియన్ బ్యాంక్ అధికారులు

సహజ వనరులను కాపాడండి

కలెక్టర్‌కు కొత్తూరు తాడేపల్లి గ్రామస్తులు విజ్ఞప్తి

ప్రజాశక్తి - జి.కొండూరు : విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లి భీమవరం,నైనవరం, పాతపాడు, జి.కొండూరు మండల పరిధిలోని వెలగలేరు గ్రామం రెవెన్యూ పరిధిలో అక్రమంగా వేలకోట్ల రూపాయల మట్టిని తవ్వేస్తున్నారు. ప్రకృతి సహజ వనలను కాపాడండి అయ్యా అంటూ కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు కొత్తూరు తాడేపల్లి గ్రామస్తుడు మెండం జమలయ్య. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షాకు కొత్తూరు తాడేపల్లి గ్రామస్తుడు జమలయ్య కొంతమంది గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వంలో 2019 నుండి 2024 వరకు ఫారెస్ట్ భూముల్లో, అసైన్డ్ భూముల్లో, పోలవరం కాలువకి సంబంధించిన మట్టిని మరియు కొండలను, కొండ వాగు భూములలో మట్టి ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా అక్రమార్కులు తవ్వుకున్న తీరును కలెక్టర్ కు వివరించారు. విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లి సర్వేనెంబర్ 248లో 10.4 సెంట్ల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 244లో కొండ వాగు ప్రభుత్వ భూమి, వసంత రాయల తిప్ప,, దొండతిప్ప ప్రాంతాల్లో తవ్వకాలు జరుగుతున్నప్పటి నుంచి ఎన్నిసార్లు మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఒక్క అధికారి కూడా అటుకన్నెత్తి చూడలేదని జమలయ్య ఫిర్యాదులో పేర్కొన్నాడు.



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

అక్రమంగా మట్టి తవ్వేస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలంటూ నేరుగా జిల్లా కలెక్టర్ లక్ష్మీ షాకు కొత్తూరు తాడేపల్లి గ్రామస్తులు ఫిర్యాదు చేసి 24 గంటలు గడవకముందే ఎటువంటి అనుమతులు లేకుండా కొత్తూరు తాడేపల్లి పరిధిలోని వసంత రాయుల తిప్ప సమీపంలో ఓ పొక్లైన్, పదుల సంఖ్యలో లారీలతో అక్రమ మట్టి త్రవ్వకాలకు సిద్ధం చేశారు. మట్టి అక్రమార్కులు. వెంటనే గ్రామస్తులు స్థానిక రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు రంగ ప్రవేశం చేసి మట్టి తవ్వుతున్న ప్రదేశంలో ఎటువంటి అనుమతులు లేవని గుర్తించి పొక్లైన్, లారీలను బయటకు పంపివేశారు. సాక్షాత్తు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా అక్రమార్కుల ఆగడాలు ఆగడం లేదని ప్రకృతి వనరులను కొల్లగొట్టేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాయల్ ఎన్‌ఫీల్డ్ రీఓన్ మోటార్ సైకిల్ వ్యాపారం విస్తరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మిడ్ సైజ్ (250సీసీ-750సీసీ) మోటార్‌సైకిల్ విభాగంలో గ్లోబల్ లీడర్‌గా ఉన్న రాయల్ ఎన్‌ఫీల్డ్, తన ప్రీ-ఓన్ మో టార్‌సైకిల్ వ్యాపారం రీఓన్ ను గణనీయంగా విస్తరిస్తున్నట్లు రాయల్ ఎన్ ఫీల్డ్ సంస్థ మార్కెటింగ్ ప్రతినిధి కమల్ తెలిపారు. నగరంలోని ఎన్ ఫీల్డ్ షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు.. భారతదేశంలోని 236 నగరాల్లోని వినియోగదారులు, రాయల్ ఎన్‌ఫీల్డ్ ఔత్సాహికులు ఇప్పుడు తమ ప్రస్తుత మోటార్‌సైకిళ్లను సౌకర్యవంతంగా విక్రయించుకోవచ్చని తెలిపారు. ఉత్తేజకరమైన, సామర్థ్యం గల లైనప్ నుంచి కొత్త రాయల్ ఎన్‌ఫీల్డ్ రైడ్‌కు తేలికగా అప్‌గ్రేడ్ చేసుకునే అవకాశాన్ని పొందుతారు అని అన్నారు.. తన మొట్టమొదటి లాయల్టీ ప్రోగ్రామ్‌ను కూడా రీఓన్, ఆర్ఈ-టు-ఆర్ఈ ఎక్స్ఛేంజీల ద్వారా ప్రీ-ఓన్డ్ రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్‌సైకిల్ నుంచి కొత్తదానికి అప్‌గ్రేడ్ కావాలని కోరుకునే వినియోగదారులకు ఎక్స్ఛేంజ్ ప్రయోజనాలతో పరిచయం చేసింది.అని తెలిపారు.

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఏపీ జెన్ కో శిక్షణా కేంద్రంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా ఏపీ జెన్కో శిక్షణా కేంద్రంలో విద్యుత్ పొదుపు ఆవశ్యకతను చీఫ్ ఇంజనీర్ బొడ్డు శ్రీధర్ వివరించారు. వారు మాట్లాడుతూ విద్యుత్ మానవునికి పంచ ప్రాణాలతో పాటు ఆరో ప్రాణంగా ఒక నిత్యావసర వస్తువుగా మారింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో సహజ వనరులు త్వరితగతిన అంతరించి పోతున్నాయి. ఈ సౌలభ్యాన్ని భావితరాలకు అందించాలంటే విద్యుత్ పొదుపు చేయడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ కె.సుశీల జిఎం (హెచ్‌ఆర్) ఉప్పాల శ్రీనివాసరావు, ఎస్ ఇ వెంకట్రావు, ఇంజనీర్లు, గణాంక శాఖ సిబ్బంది, కెమికల్ విభాగం, ఓ అండ్ ఎం స్టాఫ్ కాంట్రాక్టర్ కార్మికులు పాల్గొన్నారు.

జోగిపై బుద్ధా మండిపాటు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మాజీ మంత్రి జోగి రమేష్‌పై టిడిపి మాజీ ఎంఎల్‌సి బుద్దా వెంకన్న ఫైర్ అయ్యారు. మంగళవారం తన కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ నూజివీడులో జరిగిన కార్యక్రమంలో గతంలో చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్లిన జోగి రమేష్‌తో టిడిపి నేతలు పార్థసారధి, కొనకళ్ల నారాయణ, శిరీష కలిసి పాల్గొనడం సరైందికాదని విమర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఇంటివద్ద జోగి రమేష్‌ను తాము అడ్డుకున్న సమయంలో జరిగిన వివాదం వంటి అంశాలతో ఫొటోలను ప్రదర్శించి తన ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు కుటుంబంపై నీచంగా దూషణలు చేసి చంద్రబాబుకు బాధ కలిగించిన వ్యక్తి జోగి రమేష్‌తో టిడిపి మంత్రి, నేతలు కలిసి ర్యాలీ చేయడం బాధ కలిగించిందన్నారు. జోగి రమేష్ వంటి వ్యక్తులను టిడిపిలో అస్సలు చేర్చుకోకూడదని వెంకన్న అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు కామా దేవరాజు, కొట్టేటి హనుమంతరావు, ఉమ్మడి చంటి, చిన్న సుబ్బయ్య, మైలవరపు దుర్గారావు, పత్తి నాగేశ్వరరావు, కొప్పుల గంగాధరరెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాసరావు, పేరం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.